



# విశ్వంవాయిస్

అవినీతిపై - అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 121 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 23 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


చింతలపూడి

## పూర్తిచేస్తాం

ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు నీరు అందిస్తాం: మంత్రి నిమ్మల



విశ్వం వాయిస్ న్యూస్ : చింతలపూడి ఎత్తిపోతల పథకంపై తమకు చిత్తశుద్ధి ఉందని, దీనిని పూర్తి చేయడం ద్వారా ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ పథకానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా చంద్రబాబు చొరవతీసుకుంటున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 40శాతంకు పైగా పనులు పూర్తి చేస్తే, వైసిపి పాలనలో పూర్తిగా పనులను నిలిపేశారని విమర్శించారు. ఎన్జీటి 3నెలల్లో పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సూచించినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనా నిర్లక్ష్యం కారణంగానే మిగతా .. 2లో..

పరస్పర సహకారంతోనే

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధి..

- రాష్ట్రాల ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం, ఏపీ మంత్రి చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని ఏపీ విద్యామంత్రిని కోరిన తెలంగాణ సీఎం
- దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్



దావోస్ (స్విట్జర్లాండ్), విశ్వం వాయిస్ న్యూస్ : పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. దావోస్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మంత్రి లోకేష్ ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, వస్తున్న ఫలితాలపై చర్చ సాగింది. తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సీఎం తెలియజేశారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఐటీఐలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, మిగతా .. 2లో..

తెలుగు రాష్ట్రాల మీదుగా


## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లడం ప్రయాణికులకు ఉపయుక్తం కానుంది. చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సూపర్ ఫాస్ట్ రైలును కేటాయించింది. శుక్రవారం తిరువనంతపురం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుంది. తిరువనంతపురంలో మిగతా .. 2లో..

కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని

## దర్శించుకున్న పవన్‌కల్యాణ్



నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు.

లోయలో పడిన

## ఆర్మీ వాహనం..

10 మంది మృతి



విశ్వం వాయిస్ న్యూస్ : జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది వెళ్తున్న ఓ వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 10 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా.. మరి కొందరు గాయపడ్డారు. భదేర్వాహ్-చంబా మిగతా .. 2లో..

## తిరుమలలో 'రథసప్తమి'..

14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు : బీఆర్ నాయుడు



తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ : తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్ల వివరాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. "రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసేవలు ముగుస్తాయి. వైకుంఠ ద్వార దర్శనాలు, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. అలాగే రథసప్తమి వేడుకలను కూడా వైభవంగా నిర్వహిస్తాం. రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు మిగతా .. 2లో..

జగన్.. రాష్ట్రాన్ని చోరీ చేసి..

## క్రెడిట్ చోరీ గురించి మాట్లాడతారా..

మంత్రి గొట్టిపాటి రవికుమార్




అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : క్యారెక్టర్ లేని మాజీ సీఎం జగన్ క్రెడిట్ గురించి మాట్లాడటం విడ్డూరమని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని ఆయనకు క్రెడిట్ ఇవ్వాలని మండిపడ్డారు. "వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. విద్యుత్‌శాఖను జగన్ సర్వనాశనం చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి మిగతా .. 2లో..

గాజా శాంతి మండలిని

## ప్రారంభించిన ట్రంప్..

సభ్యదేశంగా పాక్?



విశ్వం వాయిస్ న్యూస్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి మండలిని ప్రారంభించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో దీనిని అధికారికంగా ప్రకటించారు. "ప్రతిఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని కోరుతున్నాను. ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తాను" అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. మండలి సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం కొన్నిరోజుల క్రితం అధ్యక్షుడు దీని ఏర్పాటు గురించి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్. ఆ హోదాలో ఆయన కొంత మంది సభ్యులను మాత్రమే నియమిస్తారని తొలుత అంతా భావించారు. కానీ ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో మిగతా .. 2లో..

రీ సర్వేను 2018లోనే ప్రారంభించిన

## టీడీపీ ప్రభుత్వం

- జగన్ రెడ్డిది క్రిమినల్ క్రెడిట్ చోరీ ప్రయత్నం
- ప్రజల ఆస్తులను భక్షించిన జగనన్న భూరక్ష పథకం
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో 22ఏను దుర్వినియోగం చేశారు
- చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపడని జగన్ రెడ్డి
- కొత్త పాస్ పుస్తకంలో 15 రకాల భద్రతాపరమైన అంశాలు
- మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : అబద్ధాలను అలవాటుగా చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషం కక్కారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వేను 2018 లోనే జగ్గయ్య పేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు మిగతా .. 2లో..

ఏపీలో టాటా గ్రూప్ ప్రాజెక్టులు

## వేగవంతం చేయండి : సీఎం చంద్రబాబు



విశ్వం వాయిస్ న్యూస్ : దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని.. చంద్రశేఖరన్ అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకోవడానికి ఇదో మంచి వేదిక అని సీఎం అన్నారు. ఏపీని బ్రాండ్ చేయడానికి, కొత్త పాలసీలపై మార్కెట్‌లో అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో జరిపిన చర్చల్లో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ మిగతా .. 2లో..

ఏలూరు జిల్లాలో మూడు ఆవులను

## చంపిన పెద్ద పులి..

స్థానికుల్లో భయాందోళన

బుట్టాయగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ : ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుట్టాయ గూడెం మండలం పందిరిమామిడి గూడెం, కామవరం, గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే మార్గం, అంతర్వేదిగూడెం, నాగుల గూడెం తదితర గ్రామాల పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు గిరిజనులు గుర్తించారు. దీంతో రెండు రోజులుగా ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతర్వేదిగూడెం సమీపంలో ఉన్న పొలంలో గురువారం తెల్లవారు జామున మిగతా .. 2లో..

'వీజీ-జీరాంజీ'కి

## పాతపేరే కొనసాగించాలి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



విశ్వం వాయిస్ న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించి 'వీబీ-జీరాంజీ' పేరుతో కొత్త చట్టం తేవడాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుబట్టారు. పేదల పని హక్కులను హరించడమే భాజపా ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. దిల్లీలో నిర్వహించిన ఉపాధి హామీ కార్మికుల సదస్సులో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాచరిక పాలనను ప్రవేశపెట్టాలని మోదీ ప్రభుత్వం భావిస్తోందన్నారు. "గతంలోనూ రైతుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర వ్యవసాయ రంగంలో మూడు చట్టాలను తీసుకొచ్చింది. అన్నదాతల ఆందోళనలతో వెనక్కి తగ్గింది. అదే మాదిరిగా ఇప్పుడు పేద కూలీలపై 'వీబీ జీరాంజీ'పేరుతో వారి పని హక్కులను హరించాలని చూస్తోంది. దేశంలో ప్రతిదీ రాజు (ప్రధాని) మాత్రమే నిర్ణయించాలనే కొత్త సిద్ధాంతాన్ని భాజపా సృష్టిస్తోంది"అని ఆరోపించారు. వీజీ-జీరాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమైంది. ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 25 వరకు దేశవ్యాప్తంగా 'ఎంజీనరేగా బచావో సంగ్రాం' ఆందోళన కార్యక్రమం చేపడుతున్న విషయం తెలిసిందే.

## దేశంలోనే తొలిసారి..

విశాఖ రైల్వే స్టేషన్‌లో 'ఏఎస్సీ అర్జున్' ఆన్ డ్యూటీ



విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : భారతీయ రైల్వేలో మొదటిసారిగా తూర్పుకోస్తా జోన్ వాల్తేరు డివిజన్‌లోని విశాఖ రైల్వే స్టేషన్‌లో రోబో కాప్ ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)అలోక్ బొహ్రా, డీఆర్ఎం లలిత్‌బొహ్రా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగతా .. 2లో..

మహిళా కానిస్టేబుల్‌ను

## అభినందించిన హోం మంత్రి అనిత



విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కెనాల్ రోడ్డులో సామర్లకోట వద్ద వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. సామర్లకోట నుంచి కాకినాడకు వస్తున్న ఓ లారీ.. మిగతా .. 2లో..

'టీమ్ ఇండియా' అని

## పిలవొద్దంటూ పిటీషన్

సుప్రీంకోర్టు ఆగ్రహం

విశ్వం వాయిస్ న్యూస్ : బీసీసీఐ నేతృత్వంలో ఏర్పాటైన జట్టును 'టీమ్ ఇండియా'గా అభివర్ణించకుండా ప్రసారభారతికి ఆదేశాలివ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పిటిషన్లతో కోర్టులపై భారం మోపొద్దంటూ పిటిషనర్‌కు చురకలంటించింది. న్యాయవాది రీపక్ కన్సల్ మిగతా .. 2లో..

# ఎడిటర్ వాయిస్

## పార్లమెంటులో అమరావతి బిల్లు.. వైసీపీ వ్యూహమేంటి?

రాజధాని అమరావతిపై ప్రతిపక్షం వైసీపీ తుది నిర్ణయం తీసుకోవాల్సిన టైము వచ్చిందా? అనే చర్చ జరుగుతోంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ చట్టం చేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే పార్లమెంటులో వైసీపీ తన వైఖరి స్పష్టం చేయాల్సివస్తుందని అంటున్నారు. ఇప్పటివరకు రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అనేక వాదనలు వినిపించింది. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి నిర్మాణాలపై కనీసం శ్రద్ధ పెట్టలేదు. అదే సమయంలో మూడు రాజధానుల నినాదం తీసుకోవడం వల్ల రాజధానిగా అమరావతి ఉంటుందా? ఉండదా? అనే సందిగ్ధత ఏర్పడింది. ఇక ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి కేంద్రంగానే పాలన సాగుతోంది. అయితే తొలుత ఈ విషయంలో కాస్త సైలెంటుగా ఉన్న వైసీపీ ఇటీవల మళ్లీ కొత్త వాదనలు వినిపిస్తోంది.

ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటూ చెప్పడమే కాకుండా, రాజ్యాంగంలో రాజధాని అన్న ప్రస్తావనే లేదని వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి కొత్త వాదన తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిస్థితుల్లో కేంద్రం అమరావతిపై చట్టం చేయనుండటంతో ఆ పార్టీ వైఖరి ఎలా ఉంటుందనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లును వైసీపీ మద్దతు పలికింది. యథావిధిగా అమరావతి బిల్లును ఆమోదిస్తారా? లేక భిన్న వైఖరి ప్రదర్శిస్తారా? అన్నదే ఉత్కంఠ పుట్టిస్తోంది. రాజధాని అమరావతిపై 2019 నుంచి వైసీపీలో భిన్నమైన వైఖరే కనిపిస్తోందని అంటున్నారు. ఆ పార్టీలో ఏ ఒక్కరూ రాజధాని అమరావతికి సానుకూలం అంటూ ప్రకటన చేయలేదని అంటున్నారు.

దీంతో కేంద్రం ప్రవేశపెట్టే బిల్లుపై వైసీపీ తీసుకోబోయే నిర్ణయం ఎలా ఉంటుందని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో ఆరు రోజుల్లో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పార్టీ ఎలాంటి వైఖరి అనుసరించాలన్న విషయమై మాజీ సీఎం జగన్ తన పార్టీ ఎంపీలతో గురువారం చర్చించనున్నారు. ఇందులోనే అమరావతిపై పార్లమెంటులో ఎలా వ్యవహరించాలన్న విషయమై దిశానిర్దేశం చేస్తారని అంటున్నారు. అయితే అమరావతిపై తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉండటం వల్ల ఆయన స్టాండు ఎలా ఉంటుంది? వ్యతిరేకించే సాహసం చేస్తారా? లేక మద్దతిస్తే ఏమని సమర్థించుకుంటారన్నది చర్చకు దారితీస్తోంది.

2014లో రాష్ట్ర విభజన సమయంలో రాజధానిగా పదేళ్లపాటు హైదరాబాదును వాడుకోవాలని నాటి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. ఈ గడువు గత ఏడాది జూన్ 2తో ముగిసింది. అదే ఏడాది జూన్ 4న ఎన్నికల ఫలితాలు రావడం, వైసీపీ గద్దె దిగడం జరిగింది. ఇక ఆ తరువాత కూటమి ప్రభుత్వం అమరావతికి అనుకూలంగా అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నా, ఇంతవరకు చట్టబద్దత కల్పించలేకపోయింది. దీనిపై రాజధాని రైతులు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వానికి ఉపశమనం కలిగించేలా కేంద్రం చట్టం చేయడానికి రంగం సిద్ధం చేసిందని అంటున్నారు. ఈ పరిణామమే వైసీపీకి కలవరపాటుకు గురిచేస్తోంది. రాజధానిపై పార్లమెంటులో ఏ ప్రకటన చేసిన అది రికార్డు అయ్యే అవకాశం ఉంది. ఆ విషయం నుంచి వెనక్కి తగ్గే పరిస్థితి ఉండదని అంటున్నారు. దీంతో వైసీపీ వ్యూహం ఎలా ఉండబోతోందన్నదే సస్పెన్స్ గా ఉందని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

భర్తను చంపేసి..

## రాత్రంతా పోర్న్ వీడియోలు చూస్తూ..

### గుంటూరు జిల్లాలో ప్రియుడితో కలిసి భార్య ఘాతుకం



**దుగ్గిరాల, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రియుడితో కలిసి భర్తను చంపేసింది. తర్వాత ఒంటరిగా కూర్చుని రాత్రంతా పోర్న్ వీడియోలు చూస్తూ గడిపింది. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. మంగళగిరి గ్రామీణ సీఐ వెంకటబ్రహ్మం, దుగ్గిరాల ఎస్సై వెంకటరవి ఈ వివరాలు తెలిపారు. చిలువూరుకు చెందిన ఉల్లిపాయల వ్యాపారి లోకం శివనాగరాజు రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఆయనకు లక్ష్మీమాధురితో 2007లో వివాహమైంది. వీరికి ఇద్దరు మగపిల్లలు. భార్య విజయవాడలో సినిమాహాల్లో టికెట్ కౌంటర్‌లో పనిచేసేది. ఆ సమయంలో సత్తెనపల్లికి చెందిన గోపితో పరిచయం అయ్యింది. అది వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త వ్యాపారాన్ని నామోషీగా భావించిన ఆమె ఆ వ్యాపారం మాన్పించేసింది. గోపి హైదరాబాద్‌లో కారు ట్రావెల్స్ నిర్వహిస్తుండడంతో అక్కడికి ఉద్యోగానికి పంపింది. కొంతకాలం తర్వాత నాగరాజు హైదరాబాద్ నుంచి చిలువూరు వచ్చేశారు. దీంతో భార్యాభర్తల మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. నాగరాజు ఎక్కువగా ఇంటివద్ద నుంచే వ్యాపారం చేస్తుండడంతో ప్రియుడితో సంబంధానికి అడ్డుగా మారింది. ఎలాగైనా అడ్డు తప్పించుకోవాలని లక్ష్మీమాధురి భావించింది. ఈ నెల 18న రాత్రి ఆమె బిర్యానీ చేసింది. భర్తకు పెట్టే బిర్యానీలో 20 నిద్రమాత్రలు పొడిగా చేసి కలిపింది. బిర్యానీ తిన్న నాగరాజు గాఢంగా నిద్రపోయారు. రాత్రి 11.30 సమయంలో ప్రియుడు వచ్చాడు. నిద్రపోతున్న నాగరాజు ఛాతీపై గోపి కూర్చోగా మాధురి దిండుతో ముక్కుపై అదిమి నొక్కిపట్టింది. అతడు మృతిచెందాడని నిర్ధారించుకున్నాక గోపి వెళ్లిపోయాడు. ఆ తర్వాత రాత్రంతా మాధురి పోర్న్ వీడియోలు చూస్తూ గడిపింది. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఇరుగుపొరుగును పిలిచి.. గుండెనొప్పితో తన భర్త చనిపోయాడని హడావుడి చేసింది. భార్యాభర్తల మధ్య వివాదాలు, ఆమె వివాహేతర సంబంధం గురించి తెలిసిన ఇరుగుపొరుగువారు అనుమానించారు. అరగంటలో మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలిస్తారనగా నాగరాజు స్నేహితులు వచ్చారు. అతని చెవిలో నుంచి రక్తం రావడం, చెవి వద్ద గాయం కనిపించడంతో తండ్రితో పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఎస్సై వెంకటరవి కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. నివేదికలో మృతుని ఛాతీ వద్ద ఎముకలు విరిగి ఉండడం, గాలి ఆడకుండా చేయడంతో చనిపోయాడని తేలడంతో పోలీసులు మాధురిని విచారించగా అసలు విషయాలు బయటపడ్డాయి.

## కాళ్ల నొప్పులు తగ్గిస్తానంటూ... కాటికి పంపాడు

### పెద్దమ్మ, పెదనాన్నలకు విషం ఇంజక్షన్లు ఇచ్చి హత్య
### మృతదేహాలపై నగలు.. బీరువాలోని సొత్తు దోపిడీ
### అప్పులు తీర్చుకునేందుకు కర్ణాటకలో ఓ వైద్యుడి ఘాతుకం



**శివమొగ్గ, విశ్వం వాయిస్ న్యూస్ :** అప్పులు తీర్చుకునేందుకు ఆ వైద్యుడు వికృతరూపు దాల్చాడు. తన పెద్దమ్మ, పెదనాన్నలను కడతేర్చాడు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఈ దారుణం చోటు చేసుకుంది. భద్రావతి పట్టణం భూతనగుడి ప్రాంతానికి చెందిన చంద్రప్ప(80), జయమ్మ(70) భార్యాభర్తలు. వీరికి ముగ్గురు కుమారులు. ఉద్యోగాల రీత్యా వేర్వేరు చోట్ల స్థిరపడ్డారు. ఇంట్లో దంపతులు మాత్రమే ఉంటున్నారు. పడకగదిలో చంద్రప్ప, హాల్లోని మంచంపై జయమ్మ మంగళవారం చనిపోయి కనిపించారు. వారి ఒంటిపై నగలు, బీరువాలోని ఆభరణాలు, సొత్తు కనిపించలేదు. ఇంట్లో దొంగలు వెతుకులాడినట్లు, వారితో వృద్ధులు పెనుగులాడినట్లు ఆనవాళ్లు కనిపించలేదు. పరిచయం ఉన్న వారే దారుణానికి ఒడిగట్టి ఉంటారని దంపతుల కుమారులు అనుమానించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి.

**పరామర్శించేందుకని వెళ్లి...**

వృద్ధులైన చంద్రప్ప, జయమ్మ.. కాళ్లు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. జయమ్మ సోదరి కుమారుడు మల్లేశ్ వైద్యుడు. భద్రావతిలోనే ఉంటున్నాడు. పెద్దమ్మ, పెదనాన్నలను పరామర్శించేందుకంటూ సోమవారం రాత్రి వారి ఇంటికి వెళ్లాడు. మీకు ఇంజక్షన్లు చేస్తాను... నొప్పులు ఇట్టే మటుమాయం అవుతాయని నమ్మించాడు. పడకగదిలో ఉన్న చంద్రప్పకు, హాల్లో టీవీ చూస్తున్న జయమ్మకు విషపూరిత ఇంజక్షన్లు ఇచ్చాడు. కాసేపటికి వారు విగతజీవులయ్యారు. అనంతరం నగలు, సొత్తు తీసుకుని మల్లేశ్ వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులు, బంధువులతో పాటు అక్కడకు వచ్చి మృతదేహాల వద్ద కన్నీరుమున్నీరుగా రోదించి వెళ్లాడు. వృద్ధులు విషపూరిత ఇంజక్షన్ల వల్లే చనిపోయినట్లు పోస్టుమార్టం నివేదికలో తేలింది. వారికి పరిచయం ఉన్న వైద్యుడే ఇంటికి వచ్చాడన్న అనుమానంతో మల్లేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పెద్దమొత్తంలో చేసిన అప్పులను తీర్చేందుకు డబ్బు అవసరమై హత్యలకు ఒడిగట్టినట్లు నిందితుడు అంగీకరించాడు.

## విద్యుదాఘాతంతో యువ రైతు మృతి



**దామరగిద్ద, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుదాఘాతంతో ఓ యువ రైతు మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకుంది. దామరగిద్ద ఎస్సై పి.రాజు కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామానికి చెందిన బి.నరేశ్(25) బుధవారం తన పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లారు. మోటార్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు సర్వీస్? వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. సమీపంలో ఉన్న తండ్రి నర్సింహులు వెళ్లి చూడగా అప్పటికే ప్రాణాలు విడిచారు. నరేశ్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిత్తిపాడు గ్రామానికి చెందిన దొంగ విజయలక్ష్మి అనే వివాహిత గత ఏడాది నవంబరు 14 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త ఆంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.గుడికి వెళుతున్నానని చెప్పి వెళ్లిన విజయలక్ష్మి తిరిగి ఇంటికి రాలేదని మధురపూడి కి చెందిన తిరుమలనాథుని ఫణీంద్ర కుమార్ వద్ద విజయలక్ష్మి కూలి పనులకు వెళ్లేదని అతనిపైనే భర్త ఆంజనేయులు అనుమానం వ్యక్తం చేశారు.భర్త ఫిర్యాదు మేరకు ఎస్సై డి రామ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆశల వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి..

### రూ.2.14 కోట్లు పోగొట్టుకుని గిలగిల



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళ ప్రొఫైల్ ఫొటోతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.2.14 కోట్లు కొట్టేశారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం.. టీఎన్‌జీవో కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ (44)కు గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళ పరిచయమైంది. రోజూ మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు ఆ మహిళ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు చెప్పింది. అనంతరం మాయమాటలు చెప్పి, తనతో ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించింది. గతేడాది డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడి పెట్టగా.. లాభాలు వచ్చాయి. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా.. రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశాడు. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా, లాభంలో 30 శాతం పన్ను యూఏఈ ప్రభుత్వానికి కట్టాల్సి ఉందని.. మరింత పెట్టుబడులు పెట్టాలని సూచించారు. యాప్‌లో వర్చువల్‌గా కనిపించే లాభాలను నమ్మిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఆఫీసులో తోటి ఉద్యోగుల నుంచి రూ.90 లక్షలు రుణం తీసుకుని పంపాడు. కుటుంబసభ్యుల దగ్గర నగదు తీసుకోవడంతో పాటు కొన్ని ఆస్తులు అమ్మి మొత్తంగా 8 దఫాల్లో రూ.2.14 కోట్లు పంపాడు. డబ్బు విత్‌డ్రా కోసం ప్రయత్నించగా, అదనంగా రూ.68 లక్షలు కట్టాలని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించాడు. సదరు మహిళ ఫొటోను అంతర్జాలంలో పోస్టు చేసి వెతకగా, ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రొఫైల్ నుంచి సేకరించినట్లు తేలింది. నకిలీ ప్రొఫైల్ సృష్టించి మోసం చేసినట్లు తెలుసుకొని సైబరాబాద్? పోలీసులను ఆశ్రయించాడు.


## ఆన్‌లైన్ బెట్టింగు బారిన పడి యువకుడి ఆత్మహత్య

**చౌటుప్పల్‌గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో నష్టపోయి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలిక పరిధిలోని తంగడపల్లిలో చోటుచేసుకుంది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలగోని పవన్‌కుమార్(27) చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్డులో పశువుల దాణాను విక్రయిస్తుంటాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన పవన్? గతంలో రూ.లక్షల్లో నష్టపోయి అప్పులపాలయ్యాడు. ఇంట్లో విషయం తెలియడంతో అప్పులిచ్చిన వారికి అతని తండ్రి శ్రీనివాస్ డబ్బులు చెల్లించారు. మళ్లీ బెట్టింగ్స్ చేయవద్దని మందలించారు. అయినా తీరు మార్చుకోలేని పవన్ మళ్లీ ఆడి నష్టపోయాడు. తిరిగి అప్పులు కావడంతో కుటుంబసభ్యులకు చెప్పలేక.. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తండ్రి శ్రీనివాస్ భోజనానికి ఇంటికి రాగా కుమారుడు తలుపులు తీయలేదు.వాటిని పగులగొట్టి లోపలికి వెళ్లగా విషయం వెలుగులోకి వచ్చింది.




## దరిద్రం వదిలి ఐశ్వర్యం వస్తుంది!..

### రథ సప్తమి నాడు ఏ రాశి వారు ఏం దానం చేయాలి?





సనాతన ధర్మంలో సూర్యారాధనకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా మాఘ మాసంలో వచ్చే 'రథ సప్తమి'ని సూర్య జయంతిగా జరుపుకుంటాం. ఈ రోజున సూర్యుడు తన దిశను మార్చుకుని ఉత్తరాయణం వైపు పయనిస్తాడు. ఈ సంవత్సరం జనవరి 25న జరుపుకోనున్న ఈ పర్వదినాన చేసే దానధర్మాలు నూటికి నూరు రెట్లు పుణ్యాన్ని ఇస్తాయని భక్తుల నమ్మకం. సూర్య కిరణాలు భూమిపై ప్రత్యేక శక్తిని ప్రసరింపజేసే ఈ కాలంలో, మన రాశికి అనుగుణంగా కొన్ని వస్తువులను దానం చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోయి అదృష్టం వరిస్తుంది. రథ సప్తమి అంటే అది మన జీవిత రథాన్ని సరైన మార్గంలో నడిపించుకోవడానికి చేసే సంకల్పం. సూర్యుడు ఆరోగ్యానికి ఆత్మవిశ్వాసానికి కారకుడు. అందుకే ఈ రోజు చేసే దానాలు కేవలం ఆధ్యాత్మిక ఫలితాలే కాకుండా, మానసిక ప్రశాంతతను కూడా ఇస్తాయి. జ్యోతిష్య నిపుణుల అంచనా ప్రకారం, ఆయా రాశుల వారు సూర్యుడికి ఇష్టమైన వస్తువులను దానం చేయడం ద్వారా ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడవచ్చు. మరి మీ రాశి ప్రకారం మీరు ఏం దానం చేయాలో ఇప్పుడు వివరంగా చూద్దాం.

**మేష రాశి:** ఎర్రటి వస్త్రం, శనగలు బెల్లం దానం చేయడం వల్ల పనుల్లో స్థిరత్వం వస్తుంది.

**వృషభ రాశి:** బియ్యం, పాలు, చక్కెర లేదా తెల్ల నువ్వులు దానం చేస్తే ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మిథున రాశి:** ఆకుపచ్చని దుస్తులు లేదా పెసరపప్పు దానం చేయడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి.

కర్కాటక రాశి: పాలు తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**సింహ రాశి:** అధిపతి సూర్యుడే కాబట్టి గోధుమలు, బెల్లం దానం చేయడం వల్ల సామాజిక గౌరవం పెరుగుతుంది.

**కన్య రాశి:** ఆకుపచ్చ కూరగాయలు లేదా పప్పు ధాన్యాలను దానం చేస్తే ఆరోగ్యానికి మంచిది.

**తులా రాశి:** బియ్యం, చక్కెర దానం చేయడం వల్ల జీవితంలో విలాసవంతమైన సౌకర్యాలు పెరుగుతాయి.

**వృశ్చిక రాశి:** ఎరుపు రంగు వస్తువులను దానం చేయడం వల్ల ఆత్మవిశ్వాసం, శత్రు జయం లభిస్తాయి.

**ధనుస్సు రాశి:** పసుపు రంగు వస్త్రాలు లేదా పప్పు ధాన్యాలు దానం చేస్తే జ్ఞానం, శ్రేయస్సు కలుగుతాయి.

**మకరం, కుంభం:** నల్ల నువ్వులు లేదా ఇనుప వస్తువుల దానం వల్ల శని ప్రభావం తగ్గి సూర్య శక్తి లభిస్తుంది.

**మీన రాశి:** పసుపు పండ్లు లేదా పసుపు రంగు దుస్తుల దానం వల్ల ఆధ్యాత్మిక ఉన్నతి పొందుతారు. రథ సప్తమి రోజున సూర్యోదయానికి ముందే స్నానం చేసి, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం శ్రేయస్కరం. పైన పేర్కొన్న దానధర్మాలు మీ శక్తి కొలది చేయడం వల్ల మీ జీవితం సుఖసంతోషాలతో నిండుతుంది. ఈ శుభ సమయంలో చేసే భక్తి పూర్వక పనులు మీ జీవిత దిశను మార్చగలవు.

## సరస్వతీ దేవి కటాక్షం కోసం..

### ఏం చేయాలి? ఏం చేయకూడదో తెలుసా?



వసంత పంచమి అనేది హిందూ పంచాంగం ప్రకారం.. శుక్ల పక్షం పంచమి తిథి నాడు వచ్చే పవిత్ర పండుగ. జ్ఞానం, విద్య, కళలు, సంగీతం వంటి కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతీదేవిని ఈ రోజు పూజించడం పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ రోజు వసంత ఋతువుని ప్రారంభంగా కూడా పరిగణిస్తారు. ఈ రోజున సరస్వతీదేవి కటాక్షం కోసం ఏం చేయాలో తెలుసుకుందాం.

సనాతన ధర్మంలో వసంత పంచమికి విశేష ప్రాధాన్యత ఉంది. వసంత పంచమి అనేది హిందూ పంచాంగం ప్రకారం.. శుక్ల పక్షం పంచమి తిథి నాడు వచ్చే పవిత్ర పండుగ. జ్ఞానం, విద్య, కళలు, సంగీతం వంటి కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతీదేవిని ఈ రోజు పూజించడం పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ రోజు వసంత ఋతువుని ప్రారంభంగా కూడా పరిగణిస్తారు. అందువల్ల ఇది ఆనందం, ఆశ, సృజనశీలతలకు ప్రతీకగా కూడా భావిస్తారు. జ్ఞానం కొరవడితే.. జీవితం చీకటి మాయమవుతుంది. అలాంటి అజ్ఞానాన్ని తొలగించి మనకు సన్మార్గాన్ని చూపేది సరస్వతీదేవి తత్వమే. సకల కళలకు ఆదిదేవత అయిన సరస్వతీదేవిని పూజించడం ద్వారా లౌకిక, అలౌకిక జ్ఞానం ప్రాప్తిస్తుంది. చదువుల తల్లి పండగ కావడంతో ఈరోజు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తుంటారు. సరస్వతీ ఆలయాల్లో, ఇంట్లోనూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. వసంత పంచమి రోజున ఏం చేయాలి? ఏం చేయకూడదు అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. హిందూ పంచాంగం ప్రకారం.. జనవరి 23న వసంత పంచమిని జారుకుంటున్నాం.

**వసంత పంచమి రోజు ఏం చేయాలి?**

సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం వసంత పంచమి రోజున చేయాల్సిన ముఖ్యమైన విధి. పూజా స్థలాన్ని శుభ్రం చేసి.. దేవి మూర్తి/చిత్రం పైన పుష్పాలు, అన్నపూర్ణ/అక్షత (బియ్యం), పసుపు, పువ్వులు, విద్యార్థులయితే.. చదువు సామగ్రి కూడా సమర్పించవచ్చు. విద్యాభ్యాస, ఆధ్యాత్మిక ప్రారంభం.. ఈ రోజు పిల్లలకు అక్షరాభ్యాసం.. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం చాలా శుభకార్యంగా భావిస్తారు. ఇది పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని నమ్ముతారు. పసుపు రంగు వస్త్రాలు ధరించడం.. పసుపు, తెల్ల రంగులు ధరిస్తే ఇది వసంతం/ఆనందం/ ప్రసన్నతని సూచిస్తుందని భావిస్తారు. పుస్తకాలు, పత్రాలు సమర్పించడరా కొత్త పుస్తకాలు, పత్రాలు, కళ సామగ్రిని పూజ స్థలానికి సమర్పించడం మంచి ధర్మకార్యంగా పరిగణించబడుతుంది. 'ఓం ఐం సరస్వతీ నమః' వంటి సరస్వతి మంత్రాలను పఠించడం ద్వారా మానసిక శాంతి, విజ్ఞానాభివృద్ధికి దారితీస్తున్నట్లు భావిస్తారు.

**వసంత పంచమి రోజున ఏం చేయకూడదంటే..?**

ఈ రోజు ఆగ్రహం, ద్వేష భావాలు, నిందలు, విభేదాలు నుంచి దూరంగా ఉండటం మంచిది. ఇది జ్ఞానం/పవిత్రత ను ప్రతీకగా పరిగణించే రోజు.

ప్రతికూల భావనలు.. ఈ సమయాన్ని ధైర్యం, సానుకూల స్ఫూర్తి కోసం ఉపయోగించడం మంచిది. ప్రతికూల భావాలు, అహంకారం వంటి భావాల్ని దూరంగా పెట్టండి. అశుద్ధ ఆహారాలు లేదా మాంసాహారం.. పూజా సందర్భంలో సాధారణంగా శుద్ధ శాకాహారం మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. మాంసాహార, అధిక తీపి, మద్యపానం వంటి వాటిని తాకరించవద్దని సూచిస్తారు.


అనవసర చీకటివంటి రంగులు.. పంచమి రోజున నలుపు రంగు దుస్తులు ధరించకూడదు. పసుపు లేదా తెల్ల దుస్తులు ఎక్కువగా ధరించడం మంచిది.

వసంత పంచమి ప్రత్యేకత

జ్ఞానం, విద్య, సంగీతం, కళలకు సంబంధించిన దేవత సరస్వతీ దేవి పూజ రోజుగా పరిగణించబడుతుంది. వసంత పంచమి రోజు వసంత ఋతువు ప్రారంభం అని భావిస్తారు. ఇది ప్రకృతి, పుష్పాలు, కొత్త ఆశలకు దారితీస్తుంది. విద్యార్థులకు, కళాకారులకు, కల్పనాత్మక వ్యక్తులకి ఇది ప్రత్యేక శక్తి ఇస్తున్నట్లు భావిస్తారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం, 23 జనవరి 2026





www.viswamvoice.com




## మా ఇళ్లలోకి..
# పాములు వస్తున్నాయి సార్!

**బి. కొత్తూరు ప్రజల ఆర్తనాదాలు మీకు వినిపించడం లేదా?**
**నరకానికి నకలు 'బి. కొత్తూరు'.. పడకేసిన పారిశుద్ధ్యం, ప్రాణభయంతో జనం!**

**పిఠాపురం/బి.కొత్తూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అదొక పచ్చని గ్రామం. కానీ ఇప్పుడు ఆ పచ్చదనం మురుగునీటి రంగులోకి మారిపోయింది. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవాల్సిన జనం.. ముక్కులు మూసుకుని బతకాల్సిన దుస్థితి దాపురించింది. పిఠాపురం మండలం, లిబి. కొత్తూరులి గ్రామం ఇప్పుడు పారిశుధ్య లోపానికి నిలువుటద్దంగా, రోగాలకు రాజధానిగా మారిపోయింది.

**"అధికారులూ.. ఒక్కరోజు మా ఊర్లో ఉండి చూడండి!"**

ఇది బి. కొత్తూరు గ్రామస్తుల సవాల్.



గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. మురుగునీరు వెళ్ళడానికి దారిలేక, డ్రైనేజీలు పగిలిపోయి, ఆ మురికి నీరంతా రోడ్ల మీద ఏరులై పారుతోంది. కొన్ని చోట్ల రోజుల తరబడి మురుగునీరు ఇళ్ల ముందే నిల్వ ఉండిపోవడంతో, అన్నం తినేటప్పుడు కూడా ఆ దుర్వాసన భరించలేక జనం నరకయాతన అనుభవిస్తున్నారు.

నిద్రలేని రాత్రులు.. ఇళ్లలోకి పాములు, జెర్రులు!

సమస్య కేవలం మురుగు వాసనతో ఆగిపోలేదు. అది ఇప్పుడు లి'ప్రాణసంకటం'లిగా మారింది.

**విష జంతువుల స్వైర విహారం :** డ్రైనేజీలు పూడిపోవడంతో అవి విషపురుగులకు ఆవాసాలుగా మారాయి. రాత్రి అయితే చాలు.. పాములు, జెర్రులు నేరుగా ఇళ్లలోకి చొరబడుతున్నాయి. ఏ క్షణాన ఏ పాము కాటేస్తుందో అని పసిపిల్లలు, వృద్ధులు ఉన్న ఇళ్లల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

**రోగాల ముప్పు :** ఇప్పటికే గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు గ్రామస్తులను వణికిస్తున్నాయి.

సచివాలయం ఉండి ప్రయోజనం ఏంటి?

"గడప గడపకూ పాలన" అని ప్రభుత్వం చెబుతుంటే.. ఇక్కడ మాత్రం "గడప దాటితే మురుగు" అనే పరిస్థితి ఉంది. గ్రామస్తులు తమ గోడును వెళ్ళబోసుకునేందుకు గ్రామ సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వినతి పత్రాలు ఇస్తున్నారు. కానీ, అధికారుల తీరు మాత్రం లి'నిమ్మకు నీరెత్తినట్లు'లి ఉంది. "రేపు చేస్తాం.. మాపు చేస్తాం" అనే సమాధానాలు తప్ప, క్షేత్రస్థాయిలో పనులు మాత్రం శూన్యం.

**ప్రశ్నిస్తున్నాం.. సమాధానం కావాలి!**

మురుగునీటిలో బతుకుతున్న ప్రజల ప్రాణాలంటే అధికారులకు అంత చులకనా?

చిన్నారులకు విషజ్వరాలు సోకితే బాధ్యత ఎవరిది?

పాములు ఇళ్లలోకి వస్తుంటే.. అధికారులు తమ



ఏసీ గదుల్లో నిశ్చింతగా ఎలా నిద్ర పోగలుగుతున్నారు?

ఇది కేవలం వార్త కాదు.. బి. కొత్తూరు ప్రజల ఆవేదన. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు, పంచాయతీ యంత్రాంగం తమ కుంభకర్ణ నిద్రను వీడాలి. తక్షణమే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలి. లేనిపక్షంలో, సహనం కోల్పోయిన గ్రామస్తుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## జూన్‌తర్వాత మళ్లీ
# రాజకీయ ప్రవేశం గురించి చెబుతా..
### మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** వచ్చే జూన్‌తర్వాత మళ్లీ రాజకీయ ప్రవేశం గురించి మాట్లాడతానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణ ముగిసిన తర్వాత మీడియాతో విజయసాయి మాట్లాడారు. "అధికారంలోకి వచ్చిన కొత్తలో నాకు నెంబర్-2 స్థానం ఇచ్చారు. పనికిమాలిన కోటరీ వల్ల మెల్లగా బయటకు వచ్చా. నా దురదృష్టం వల్ల జగన్ కూడా కోటరీ మాటలు నమ్మారు. 2020 నుంచి నన్ను సైడ్‌లైన్ చేశారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లారని నన్ను ప్రశ్నించారు. మద్యం స్కామ్ అనేదాన్ని నేను నమ్మడం లేదని చెప్పా. నేను రూ.వందల కోట్లు సంపాదించానని కోటరీ ఆరోపణలు చేసింది. నా కుమార్తెను ఇచ్చినంత మాత్రాన ఆ ఆస్తులన్నీ నావి కావు. విశాఖలో ఆస్తులు సంపాదించానని నాపై దుష్ప్రచారం చేశారు. నా ఆస్తులని రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకొంటానని చెప్పా. విశాఖలో ఒక్క అపార్ట్‌మెంట్ తప్ప నాకేమీ లేదు. నాపై దుష్ప్రచారం చేసిన వారికి సరైన బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నా. నాకు సంబంధంలేని విషయాల్లో నన్ను ఇరికించారు. విజయసాయిరెడ్డి భయపడే వ్యక్తి కాదు. అధికారం అనేది ఎవరికీ శాశ్వతం కాదని గ్రహించాలి. నేను రాజకీయాల నుంచి విరమించుకోలేదు. రాజకీయాల్లో స్ట్రాటజీ ఉండాలి.. అలాగే ముందుకెళ్లాలి. ఏడాదిగా నేను వ్యవసాయం చేసుకుంటున్నా. అప్పుడప్పుడు ట్వీట్లు మాత్రమే పెట్టా. నేను ఎవరినీ విమర్శించలేదు.. జగనే నన్ను విమర్శించారు. విజయసాయి ఎవరి వద్ద చెయ్యి చాచడు. నాపై చేసిన వ్యాఖ్యలను జగన్ విత్‌డ్రా చేసుకోవాలి. జగన్ వద్ద నేను పాలేరులా పనిచేశా. కోటరీ మాటలు నమ్మి పొగబెట్టి బయటకు పంపించారు. నా సమాధానాలు కొన్నింటిని ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి కొన్ని సమాధానాలు మాత్రం రికార్డు చేయలేదు. మద్యం స్కామ్ జరిగిందా? లేదా? అని అడిగారు. నాకు తెలియదని చెప్పా. ఆ స్కామ్‌లో ఉన్నవారినే అడగాలని చెప్పా. నెంబర్-2 మీకు తెలియదా అని అడిగారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబరు-2 స్థానం ఉండదు. నెంబరు-2 అని నాపై ముద్రవేశారు. కేసుల విషయంలో నేను నెంబర్-2 అవుతాను. లాభాల విషయంలో మాత్రం నా స్థానం వంద తర్వాతే. నన్ను మళ్లీ విచారణకు పిలుస్తారని అనుకుంటున్నా" విజయసాయిరెడ్డి తెలిపారు.

# గ్రామీణ పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం

**ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి భరోసా**
**2025-26లో లక్ష్యానికి మించి యూనిట్ల ఏర్పాటు - రూ.127.17 కోట్ల సబ్సిడీ అందజేత**
**3,744 యూనిట్ల స్థాపనతో 41,184 మందికి లబ్ధి- అర్హులైన వారందరికీ యూనిట్ల మంజూరు**
**స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం చేయండి**
**ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అందిస్తున్న సేవలు అద్వితీయమని కొనియాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతో కలిసి ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఉపాధి కల్పనా వివరాలను ఆ బోర్డు సీఈవో సింహాచలం వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,060 యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా, టార్గెట్ కు మించి 3,744 యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.127.17 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేశామని, దీనివల్ల 41,184 మందికి ఉపాధి లభించిందని సీఈవో సింహాచలం తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**అర్హులందరికీ యూనిట్లు...**

ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వలసల నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలు, డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్లో యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, అర్హులందరికీ యూనిట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కులు, కొవ్వొత్తులు, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై కూడా శిక్షణ అందజేస్తూ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత పూచీకత్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.


**యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం...**

మరింత యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని, ఇందుకోసం గ్రామీణ స్థాయిలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా అందజేసే యూనిట్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. నియోజక వర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలతోనూ, బోర్డు చైర్మన్, డైరెక్టర్లతోనూ సమన్వయం చేసుకుంటూ యూనిట్లను స్థాపించాలని సూచించారు. దీనివల్ల మరింత యువతకు ఉపాధి అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం యూనిట్లు స్థాపించిన వారితో పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో భారీ స్థాయి సమావేశం నిర్వహిద్దామన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుఅధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా, ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి, డైరెక్టర్లు, సీఈవో సింహాచలం, వివిధ జిల్లాల ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు..

**డ్రైవర్ అప్రమత్తం కాకుంటే..!**

నంద్యాల జిల్లా బస్సు ప్రమాదం మర్చిపోకముందే విశాఖలో మరో బస్సు ఘటన కలకలం సృష్టించింది. తాటిచెట్ల పాలెం హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఇంజన్ గేర్‌బాక్స్ నుంచి దట్టమైన పొగలు, మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేయడంతో.. నంద్యాల జిల్లా బస్సు ప్రమాదం మర్చిపోక ముందే.. విశాఖలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కలకలం సృష్టించింది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో దట్టమైన పొగ, మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తం కాకుంటే.. భారీ ప్రమాదమే జరిగేది. తాటి చెట్ల పాలెం హైవేపై ఘటన జరిగింది. ఒరిస్సా రిజిస్ట్రేషన్ తో పీ తులసి ట్రావెల్స్‌కు చెందిన బస్సు.. ఈ మధ్యాహ్నం తర్వాత విజయనగరంలో బయలుదేరింది. విశాఖ మీదుగా బెంగళూరుకు వెళ్తోంది. బస్సు విశాఖలోని తాటి చెట్ల పాలెం సిగ్నల్ పాయింట్ లో ఆగింది. ఆ తర్వాత ఎనడి వైపు బయలుదేరింది. ఈ సమయంలో ఇంజన్ గేర్ బాక్స్ నుంచి.. దట్టంగా పొగలు రావడం మొదలయ్యాయి. అప్రమత్తం అయ్యే లోపే మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బస్సులో 17 మంది ప్రయాణికులు ఉన్నారు. దీంతోపాటు ఇద్దరు



డ్రైవర్లు. మొత్తం 19 మంది ప్రయాణిస్తున్నారు. పొగ మంటలు చెలరేగినట్టు గుర్తించిన డ్రైవర్.. అప్రమత్తమై బస్సును నిలిపివేశాడు. ఈలోగా స్థానికులు, అటువైపుగా వెళ్తున్న వాహందారులు కూడా ప్రయాణికుల ను అప్రమత్తం చేశారు. ఏసీ స్లీపర్ బస్సు కావడంతో ఎవరి సీట్లలో వాళ్ళు రిలాక్స్ మూడ్‌లో ఉన్నారు. పొగ క్రమంగా బస్సులోకి వ్యాపించింది. దీంతో హుటాహుటిన ప్రయాణికులంతా బ్యాగులు తీసుకొని బస్సు బయటకు వచ్చారు. అప్పటికే దట్టంగా కమ్ముకున్న పొగతో ప్రయాణికులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడ్డారు. అటువంటి పరిస్థితుల్లో ప్రాణభయంతో బస్సు నుంచి బయట పడ్డారు ప్రయాణికులు. ఈలోగా అప్రమత్తమైన డ్రైవర్లు బస్సులో ఉన్న అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపు చేశారు. ప్రయాణికులు అందరూ సేఫ్?గా బయటపడడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. దాదాపు రెండు గంటల తర్వాత ప్రత్యామ్నాయ బస్సులో ప్రయాణికులను తరలించారు. రంగంలోకి దిగిన పోలీసులు, ఆర్టిఏ అధికారులు విచారణ ప్రారంభించారు. అదే రాత్రిపూట ప్రమాదం జరిగి ఉంటే పెనుముప్పు సంభవించేదని ప్రయాణికులంతా గుండెలు పట్టుకున్నారు.

# చదువు ఇష్టం లేక ఇంటి నుంచి వెళ్లిన బాలుడు..
### డ్రోన్ సాయంతో కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగింత

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** చదువుపై ఇష్టం లేక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన బాలుడిని డ్రోన్ సాయంతో పట్టుకొని తల్లికి అప్పగించినట్లు విజయవాడలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు తెలిపారు. అన్నమనేడి దుర్గాదేవి, శివ దంపతులు వించిపేట ఆబోతుపాకల వీధిలో ఉంటున్నారు. వారికి ఒక పాప, ఒక బాబు సంతానం. భర్త ఎలక్ట్రిషియన్‌గా చేస్తుండగా, భార్య దుస్తుల దుకాణంలో పని చేస్తుంది. వారి కుమారుడు కుషాల్ కుమార్ కంకిపాడులో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ 5వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు వించిపేటలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. ఈనెల 21న ఆడుకునేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బాలుడి తల్లి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ.. సిబ్బందితో పాటుగా డ్రోన్ సహాయంతో కుషాల్ కుమార్‌ను మహాంతిపురం లోని పొట్టి శ్రీరాములు




చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల పక్క వీధిలో తిరుగుతున్నట్లు గుర్తించారు. బాలుడిని పట్టుకుని తల్లికి అప్పగించినట్లు సీఐ తెలిపారు. చదువుపై ఆసక్తి లేక సంక్రాంతి సెలవులు పూర్తికాగానే అమ్మమ్మ ఇంటికి పంపిస్తారని భయపడి ఇంటి నుంచి వెళ్లినట్టు గుర్తించారు.



రామచంద్రపురం తెలుగుదేశం పార్టీలోకి

# కొనసాగుతున్న వలసల పరంపర

**తెలుగుదేశం పార్టీలో చేరిన 50 మంది వైసీపీ కార్యకర్తలు**
**ఆహ్వానించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం**





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు రోజురోజుకి ఆదరణ పెరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శ పాలనకు ఆకర్షితులై వైసీపీ నుంచి టిడిపి పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని 13వ వార్డు బ్రాడీపేటలో లంక శ్రీనివాస్ తో పాటు మరో 50 మంది వైసిపి కార్యకర్తలు, మహిళలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలే తీర్పు ఇస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే తెలుగుదేశం పార్టీపై ప్రజలకు పెరుగుతున్న విశ్వాసానికి ఈ చేరికలే నిదర్శనం అని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, హామీల అమలు లేకపోవడం, అభివృద్ధి నిలిచిపోవడం వల్లే పార్టీని వీడుతూ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. చేరికల పరంపర ఇంకా కొనసాగుతుంది అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచే నాయకత్వం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్ వద్దే ఉందని, అభివృద్ధి దిశగా రామచంద్రపురాన్ని ముందుకు నడిపించే శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, శివాలయం ట్రస్ట్ చైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ నారపురెడ్డి బలరాం , కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, బ్రాడీపేట వార్డ్ ప్రెసిడెంట్ గిరిబాబు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసత్య వ్యాఖ్యలు మానుకోవాలి..

**బొమ్మి ఇజ్రాయల్ వ్యాఖ్యలపై కూటమి నేతల తీవ్ర ఆగ్రహం**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూటమి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నియోజకవర్గ అభివృద్ధిపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే ఆనందరావు బాధ్యతాయుతంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తుంటే, రాజకీయ కక్షతో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని కూటమి నేతలు హెచ్చరించారు. అభివృద్ధిని భరించలేకే విమర్శల రూపంలో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు. ఎస్.యానాం బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు ప్రజాదరణకు నిదర్శనమని నేతలు గుర్తు చేశారు. వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వ పనితీరుపై విశ్వాసాన్ని చాటారని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పర్యాటక రంగానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం నూతన ఊపిరి పోస్తోందని పేర్కొన్నారు. చల్లపల్లి ఎస్.యానాం ప్రాంతాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారుల అభివృద్ధి చేపట్టడమే కాకుండా, ఆక్వా ఉత్పత్తుల రవాణాకు అవసరమైన మౌలిక వసతులు కల్పించామని వివరించారు. దీంతో రైతులు, ఆక్వా రైతులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఈ వాస్తవాలను కళ్లారా చూసినా, కావాలనే వక్రీకరించి మాట్లాడటం దురుద్దేశపూరిత చర్యగా అభివర్ణించారు. కాంట్రాక్టు పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తే, వాటిని నిరూపించే ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని కూటమి నేతలు సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా అధికారులపై, అభివృద్ధి పనుల్లో నిమగ్నమైన వ్యక్తులపై బురదజల్లడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల ప్రజల్లో అయోమయం సృష్టించడమే లక్ష్యమని విమర్శించారు. గతంలో చోటుచేసుకున్న కొన్ని వివాదాస్పద ఘటనలను గుర్తు చేస్తూ, నైతిక విలువలు, ప్రజాస్వామ్య మర్యాదలు పాటిస్తూ రాజకీయాలు చేయాలని బొమ్మి ఇజ్రాయల్‌కు హితవు పలికారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేకుండా, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయ వెంకటలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జనసేన కౌన్సిలర్ యేడిద శ్రీను, వీర మహిళ కొప్పుల నాగ మానసతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొని ఐక్యంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.

# పెళ్లిళ్ల వెంకన్న ఆలయంలో భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

## ఆలయాన్ని సందర్శించిన అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పెళ్లిళ్ల వెంకన్నగా రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన అమలాపురం మహిపాల వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అమలాపురం డివిజన్ డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ గురువారం సందర్శించారు. నిత్యం భక్తులతో కిటకిటలాడే ఈ ఆలయంలో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూౌ ఆలయానికి నిత్యం వందలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారని, ముఖ్యంగా శుభకార్యాలు, వివాహాల సమయంలో భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. అలాంటి సందర్భాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల ప్రాణ, ఆస్తి భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆలయ పరిసరాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల కదలికలను పర్యవేక్షించేందుకు ఆలయ ప్రధాన ద్వారం, ప్రాకార మండపాలు, హుండీ ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాల్లో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీఎస్పీ సూచించారు. అలాగే కెమెరాల ద్వారా లభించే దృశ్యాలను నిరంతరం మానిటరింగ్ చేసే విధంగా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. అదేవిధంగా, భక్తులు దర్శనానికి వచ్చే సమయంలో వెంట తెచ్చే బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువుల భద్రత కోసం ఆలయ ప్రాంగణంలో సేఫ్టీ లాకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో భక్తులు నిశ్చింతగా స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్ వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించడంతో పాటు, అవసరమైన చోట్ల బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డీఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ఆలయ సిబ్బంది, పోలీస్ శాఖ మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కంచిపల్లి అబ్బులు మాట్లాడుతూ, భక్తుల భద్రతే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, పోలీస్ శాఖ సూచనల మేరకు మరిన్ని కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్?కు, పట్టణ సీఐ వీరబాబుకు ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఘన స్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రాలు సమర్పించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి.వి.వి. సత్యకుమార్, ఛాంబర్ అధ్యక్షుడు బోణం సత్తిబాబు, ఆలయ సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొని భద్రతా ఏర్పాట్లపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో మరింత పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని నిర్ణయించడంతో పాటు, భక్తులకు సురక్షితమైన, ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# ఛీటింగ్ కేసులో నిందితుడి అరెస్టు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో మోసానికి పాల్పడి ఆసుపత్రి నిధులను దుర్వినియోగం చేసిన వ్యక్తిని అమలాపురం టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని నల్ల వంతెన సమీపంలో ఉన్న కోనసీమ కేర్ ఆసుపత్రిలో పార్మసీలో ఉద్యోగిగా పనిచేస్తున్న కాగిత శివ శంకర వర ప్రసాద్ ఆసుపత్రి యాజమాన్యాన్ని నమ్మించి సుమారు రూ. 3,91,000/- మేర డబ్బును అక్రమంగా కాజేసినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆసుపత్రికి చెందిన మందులు, బిల్లులు, ఆర్థిక లావాదేవీలలో అక్రమాలకు పాల్పడుతూ నిందితుడు క్రమంగా డబ్బును మాయం చేశాడు. ఈ విషయాన్ని గమనించిన ఆసుపత్రి మేనేజర్ జంగా ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ కె.ఎం. జోషి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధారాలు, లెక్కలు, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం నిందితుడు చేసిన మోసం స్పష్టమైంది. దీంతో శివ శంకర వర ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. మోసానికి సంబంధించిన మరిన్ని వివరాలు, ఇతనితో పాటు మరెవరైనా ఉన్నారా అనే అంశాలపై కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అమలాపురం టౌన్ పోలీసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు,సంస్థలు తమ ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ ఘటనతో ఆసుపత్రి యాజమాన్యం ఊపిరి పీల్చుకోగా, పట్టణంలో ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు పోలీసుల చర్యలు అభినందనీయమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు లాభాలు తెచ్చిన కూటమి ప్రభుత్వం

**మిర్చి, పామాయిల్ ధరలు రికార్డు స్థాయిలో - ఈ ఏడాది లాభాలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు**
**రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వ విధానాలు - డ్రిప్ ఇరిగేషన్‌కు పూర్తి మద్దతు...రైతులకు ఆర్థిక భరోసా**
**నెగిటివ్ స్టేట్‌మెంట్స్‌తో రైతులను భయపెట్టిన జగన - వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి మరియు పామాయిల్ పంటల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభదాయకంగా కొనసాగుతున్నాయని గౌరవ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత సంవత్సరం మిర్చి ధరలు తీవ్రంగా పడిపోవడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి మార్కెట్ జోక్య ధరను ప్రకటించి ధరను స్థిరీకరించిందని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టడం, అలాగే కూటమి ప్రభుత్వం తీసుకున్న సమయోచిత విధాన నిర్ణయాల ఫలితంగా ఈ ఏడాది మిర్చి ధరలు నిలకడగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు బాగుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుంటుందని, అనవసరంగా మార్కెట్‌ను గందరగోళానికి గురిచేసే విధానాలు కూటమి ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.

**మిర్చి సాగుపై సమగ్ర దృష్టి...నాణ్యతే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి సాగు ముఖ్యంగా పల్నాడు, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు, బాపట్ల జిల్లాలలో విస్తృతంగా సాగుతోందని మంత్రి తెలిపారు. 2024--25లో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో సాగు జరగగా, 2025-26 ఖరీఫ్‌లో 2.67 లక్షల ఎకరాల్లో మిర్చి నాట్లు సాగుతున్నాయని చెప్పారు. ఈ సీజన్‌లో సుమారు 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన మిర్చి ఉత్పత్తి లక్ష్యంగా IPM, INM విధానాలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డిజిటల్ గ్రీన్, ITC సంస్థల సహకారంతో మిర్చి నాణ్యత ప్రమాణాలు పెంచుతున్నామని తెలిపారు. గత సీజన్‌లో కామన్ రకాలకు క్వింటాలుకు రూ.12,500, స్పెషల్ రకాలకు రూ.13,500 ధర లభించగా, ఈ ఏడాది ప్రస్తుతం రూ.15,000 నుంచి రూ.19,500 వరకు ధరలు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల కేవలం మిర్చి మాత్రమే కాకుండా అన్ని పంటలకు కూడా మెరుగైన ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఆయిల్ పామ్ రాష్ట్రానికి బలమైన ఆదాయ ఆధారం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో



సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, హెక్టారుకు సగటున 19.81 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెంపుదల లక్ష్యంగా ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియోను అనుసరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత 10 సంవత్సరాల్లో అత్యధిక సగటు ధరగా నమోదు అయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.18,128.48 లక్షల నిధులు విడుదల చేయగా, అందులో రూ.13,425.02 లక్షలు నేరుగా రైతులకు విడుదల చేయబడినవి. ఇప్పటివరకు 24,130 హెక్టార్లలో కొత్త ఆయిల్ పామ్ విస్తరణ సాధించామని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర రైతులకు గరిష్ట లాభాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**జగన్ నెగిటివ్ స్టేట్‌మెంట్స్‌తో మార్కెట్‌ను కుదిపేశాడు**

ధరలు పడిపోతున్న సమయంలో రైతులకు భరోసా ఇవ్వకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత నెగిటివ్ స్టేట్‌మెంట్స్ ఇస్తూ రైతుల జీవితాలతో ఆడుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదని తెలిసి కూడా, ధరలు పడిన ప్రతిసారి మరింత భయం కలిగించే వ్యాఖ్యలు చేస్తూ మార్కెట్?ను ఇంకా పతనమయ్యేలా చేశారని ఆరోపించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ధరలు పడుతున్న సమయంలో ఏ రాజకీయ నేత అయిన రైతుల వెన్నంటి ఉండాల్సి ఉండగా, జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజకీయ లాభం కోసం రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని మండిపడ్డారు.

**భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం ... ఫలితాలు కనిపిస్తున్నాయి**

రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడం వలననే నేడు మిర్చి, పామాయిల్ ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. రైతులు సంతోషంగా ఉన్నారని, ఇదే కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పామాయిల్ పంటలను మరింత ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌లో పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ రాయితీలను ఎగ్గొట్టి రైతులను నిరాశపరిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది లక్ష హెక్టార్లకు పైగా డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తోందని, ఇది వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక మార్పులకు దారితీస్తుందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ధరల స్థిరత్వం, సాగు ఖర్చుల తగ్గింపు, ఆధునిక పద్ధతుల అమలే తమ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మాటలతో కాదు, చర్యలతో మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఆయన తేల్చిచెప్పారు. పూర్వోదయ పథకం ద్వారా రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్?ను ప్రోత్సహించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. ఆయా రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రాయలసీమను ఇప్పటికే హార్టికల్చర్ హబ్‌గా ఉంది. ఇక్కడి రైతులు 65 రకాల పండ్లు, కూరగాయలు, పూల సాగు చేపడుతున్నారు. పూర్వోదయ పథకం కింద భారీగా సబ్సిడీలు, రాయితీలు పొందవచ్చు. తద్వారా రైతులకు చాలా ఖర్చులు తగ్గనున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



### మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతే

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### ఘనంగా నడకుదురులో 'కంచి కామాక్షి' మహిళా సంక్షేమ సంఘంను ప్రారంభించిన కూటమి నాయకులు




**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురు గ్రామంలో వారణాసి వెంకట సుబ్బలక్ష్మి అధ్యర్యంలో కంచి కామాక్షి మహిళా సంక్షేమ సంఘమును ఏర్పాటు చేసి నేడు మండల కూటమి నాయకులతో కలిసి సంఘ పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వచ్చిన నాయకులు మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల భాగస్వాములుగా మారాలని, ప్రతి మహిళ సంఘం భలోపేతం కావడం ద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యమవుతుందని అవసర మైన వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఉందని, ఈ సంఘంలో తయారయ్యే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చేతి పనిముట్లు మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా సాధికారత సాధించే విధంగా ఈ కామాక్షి సంక్షేమ సంఘం మహిళలు ముందుకు వెళ్లాలని తెలియజేశారు అదేవిధంగా మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తే కుటుంబంతోపాటు సమాజం కూడా ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సంఘ వ్యవస్థాపకరాలు వారణాసి వెంకట సుబ్బలక్ష్మి మాట్లాడుతూ మా యొక్క సంఘం ద్వారా మేము 11 మంది సభ్యులతో ఏర్పాటు చేసుకున్న కంచి కామాక్షి మహిళ సంక్షేమ సేవా సంఘం లో ప్రతి ఒక్కరు కూడా సంఘంలో ఎవరికైనా ఆపద కలిగిన నలుగురు స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగడానికి వారి అవసరాలు తీర్చడానికి ఆర్థికంగా కుటుంబం అవసరాలు పరంగా మేము తయారు చేసే ప్రతి వస్తువుని మార్కెట్లో సులభతరంగా విక్రయించి,గ్రామీణ మహిళల్లో ఆర్థిక స్థిరత్వం ద్వారా ప్రతి కుటుంబం బాగుపడుతుందని తెలిపారు, మేము స్థాపించిన అతి కొద్ది రోజులలోనే కుట్టు మిషన్ల ద్వారా నూతన టెక్నాలజీ పరంగా మహిళలకుమెలకువలు నేర్పించడం జరిగిందని, అలాగే ఫుడ్ కు సంబంధించి అల్పాహారం కోసం తినుబండరాలు ప్యాకింగ్స్ మార్కెటింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో సంఘ ప్రెసిడెంట్ గా వారణాసి వెంకట సుబ్బలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా ఈర్లి లక్ష్మి, సెక్రటరీగా సత్య శ్రీ, జాయింట్ సెక్రటరీగా సత్య దేవి, ట్రెజరర్ గా సూర్య కుమారిలను ఏర్పాటు చేసుకున్నారు, ఈ నూతనంగా ఏర్పడిన సభ్యులను కూటమి నాయకులు వారికి అభినందనలు తెలియజేసి ఆర్థికంగా బాగుండాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, టిడిపి సీనియర్ నాయకులు పార్లమెంట్ పరిశీలకులు దేవు వెంకన్న, కరప ఆత్మ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, కరప జనసేన నాయకులు యాళ్ల పండు, మండల మహిళా నాయకురాలు ముమ్మిడి పుష్పలత, జిల్లా మహిళా నాయకురాళ్ళు లావణ్య కుమారి, ఎటుకూరి నాగమణి, మండల టిడిపి నాయకురాలు కోన వెంకట లక్ష్మి, నడుకుదురు వి ఓ ఏ లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# జలజీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి**
**త్వరలో క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించడం జరుగుతుంది**
**డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశంలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాల్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ సంబంధిత కమిటీ సభ్యులతో కలసి సమావేశం నిర్వహించారు. జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల పురోగతి, స్వచ్ఛ భారత్ కింద చేపట్టిన మరిగుదొడ్ల నిర్మాణ పనుల ప్రగతిని, వాటర్ గ్రిడ్ కింద చేపట్టిన పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి త్రాగునీరు అందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జలజీవన్, స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపట్టిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. త్వరలో తాను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తి చేసిన పనులను, పురోగతిలో ఉన్న పనులను పరిశీలిస్తాన్నన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్ కింద రూ.498.59 కోట్లతో 1007 పనులు చేపట్టగా వాటిలో ఇంతవరకు 581 పనులు పూర్తయ్యాన్నారు. పురోగతిలో ఉన్న మిగిలిన 426 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో 20 మండలాల పరిధిలో 667 నివాసిత ప్రాంతాల్లో 2,02,084 గృహాలకు గాను ఇంతవరకు 1,12,858 గృహాలకు కుళాయి కనెక్షన్ లు అందించారని మిగిలినవి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో వాటర్ గ్రిడ్ కింద నాబార్డ్ నిధులు 1650 కోట్లతో త్రాగు నీటి సరఫరా ప్రాజెక్ట్ పనులు వివరాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా మండలాల్లో వివిధ ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన కమ్యునిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో పురోగతి కనబరచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎఎండి అబ్దుల్ మతీన్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్వామా పిడి ఎ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ ఇంచార్జి డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# లేఅవుట్లను క్రమబద్ధీకరణకు నేడే ఆఖరి రోజు

### నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** లేఅవుట్ రెగ్యులేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద పట్టణ పరిధిలోని అక్రమ లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు నేడే (శుక్రవారం) ఆఖరి రోజని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారికంగా ఏర్పడిన లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోని పక్షంలో భవిష్యత్తులో ఎలాంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా అనధికారిక ప్లాట్లు, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకుంటే పలు ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకుంటే భవిష్యత్తులో 7 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలపై రాయితీ, సులభంగా భవన నిర్మాణ అనుమతులు, అలాగే అనధికారిక లేఅవుట్లలో రోడ్లు, కాలువల నిర్మాణానికి పురపాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కావున అర్హులైన ప్లాట్ యజమానులు, లేఅవుట్ యజమానులు నేటితో ముగియనున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని ఇన్‌చార్జ్ కమిషనర్ సత్యనారాయణ కోరారు.

### కార్పొరేషన్ ఉద్యోగుల కోసం

# ఉచిత కంటి వైద్య శిబిరం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగుల సంక్షేమ దృష్ట్యా శ్రీ సూర్య ఐ కేర్ కంటి ఆసుపత్రి, ఎఎల్ ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఈ శిబిరాన్ని శ్రీ సూర్య ఐ కేర్ ఆసుపత్రి సీఈఓ & ఎండీ డాక్టర్ ఏ.టి. రాంప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ పేర్కొంటూ, శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ సూర్య ఐ కేర్ ఆసుపత్రి, ఎఎల్ ఐ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సీఈవో, ఎండి డా. ఏ.టి. రాంప్రకాష్ మాట్లాడుతూ, అడ్వాన్స్డ లామినార్ ఎయిర్ ఫ్లో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కాకినాడలో కంటి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, మేనేజర్ శిరీష్, అకౌంటెంట్ రాంశాస్త్రి, సూపరింటెండెంట్ సీతారాం, డాక్టర్ సత్యనారాయణ, ఆసుపత్రి మేనేజర్ ఆదిత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో

# డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, ఏపీఎస్ ఆర్టీసీ కాకినాడ డిపో ఆధ్వర్యంలో గురువారం 4 గంటలకు రోడ్డు భద్రతపై కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరంలోని ఆటో డ్రైవర్లు, ప్రైవేటు వాహనాల డ్రైవర్లు మరియు ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు. కాకినాడ డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ రెడ్డి, ఎంవీఐ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా 23వ రోజున డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన రహదారి నియమాలు, డ్రైవింగ్ మెలకువలు, వాహనాల మెయింటెనెన్స్‌లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై వక్తలు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మన్ సూరిబాబు, స్టేషన్ మేనేజర్ వి ధర్మారావు, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు చర్యలు : అపూర్వ భరత్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును ఆయన.. రెవిన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాము పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు బిగ్ అలర్ట్..

### ఆ ప్రాంతాల్లో మరోసారి భూములు మార్కెట్ విలువ పెంపు!



ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సవరించిన విలువలను ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమలు చేయాలని రెవెన్యూ శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను ఏటా సవరించుకునే అవకాశం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకోసారి ఈ మార్పులు చేయవచ్చు. నిర్మాణ విలువలైతే ప్రతి ఏడాది పెంచుకునే వెసులుబాటు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది ఫిబ్రవరిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను సవరించిన సంగతి తెలిసిందే. ఈసారి మాత్రం పట్టణ ప్రాంతాలకే పరిమితమయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతాల్లో భూముల విలువలను శాస్త్రీయ ప్రాతిపదిక లేకుండా భారీగా పెంచినట్టు అప్పట్లో విమర్శలు వచ్చాయి. ఆ పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొన్ని చోట్ల విలువలను తగ్గించింది. మరికొన్ని ప్రాంతాల్లో యథాతథ స్థితిని కొనసాగించగా, అభివృద్ధి వేగంగా జరుగుతున్న ప్రాంతాల్లో మాత్రం కొంత మేర పెంపు చేసింది.

**పట్టణ ప్రాంతాల్లో..**

తాజాగా ఇప్పుడు పట్టణ ప్రాంతాల భూముల విలువల సవరణకు మాత్రమే నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా, ఆర్థికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సవరించిన మార్కెట్ విలువలను ఫిబ్రవరి 1 నుంచి అమలు చేసేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్కెట్ విలువల సవరణను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ నిర్ణయించనుంది. ప్రాంతంలో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ప్రవాహం, రహదారి అనుసంధానం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. అలాగే మార్కెట్ విలువల వ్యవస్థను ఆధునికీకరించే దిశగా రెండు నెలల్లో సమగ్ర విధానాన్ని రూపొందించాలని సూచించారు.

**రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఆదాయం ఇలా..**

రిజిస్ట్రేషన్ ఆదాయాల పరంగా చూస్తే, ప్రభుత్వానికి ఈ నిర్ణయం కీలకంగా మారే అవకాశం ఉంది. 2024--25 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ రుసుముల రూపంలో రూ.8,843 కోట్లు వసూలైనట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2025--26 సంవత్సరానికి రూ.11,221 కోట్ల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. జనవరి 9 నాటికి ఇప్పటికే రూ.8,391 కోట్లు వసూలయ్యాయి. సగటు వృద్ధి రేటు 27.98 శాతంగా ఉంది. స్టాంపు రుసుము మినహాయింపుల రూపంలో రూ.714 కోట్ల వరకు రాయితీ ఇచ్చినట్టు రెవెన్యూ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ గణాంకాలు మార్కెట్ విలువల సవరణతో ఆదాయ వృద్ధికి మరింత అవకాశముందని సూచిస్తున్నాయి.

**రెవెన్యూ మంత్రి ఏం చెప్పారంటే..**

ఈ అంశంపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ౹ ప్రభుత్వ విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య ఉన్న గ్యాప్?ను తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను పెంచాలని నిర్ణయించామని, ఎంత పెంచాలన్నది స్థానికంగా జరిగిన అభివృద్ధి, పెద్ద ఎత్తున వస్తున్న పెట్టుబడులను బట్టి నిర్ణయిస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల విషయంలో గత ఏడాది భూముల విలువలను పెంచలేదని, ఈ ఏడాది కూడా ముఖ్యమంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మొత్తంగా చూస్తే, పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువల సవరణ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగం, ప్రభుత్వ ఆదాయాలు, ప్రజల లావాదేవీలపై ప్రభావం చూపనుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్న ఈ సవరణలు పట్టణ భూముల లావాదేవీలకు కొత్త దిశను చూపనున్నాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



# నిజాయితీగా సేవలు అందిస్తున్నాం..

- 18నెలల్లో రూ 134కోట్లు అప్పులివ్వడం ఓ రికార్డు
- డిపాజిట్లు పెంచాం .. డిపాజిట్లలో అప్పుల శాతం పెంచాం
- ఎన్ పిఎ తగ్గించి, సాఫ్ ఆంక్షలు తొలగించాం.. డివిడెండ్ ఇచ్చాం
- త్వరలో మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తాం
- ఆదాయపు పన్ను రిఫండ్ రూ 80లక్షలు రాబట్టాం
- గౌరవ వేతనాన్ని ప్రతిభ గల పేద విద్యార్థులకు ఇచ్చాను
- ఏడాదిన్నర ప్రగతి వివరించిన ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎవరిచేతా వేలెత్తి చూపించుకోకుండా నిజాయితీగా బ్యాంకుకి సేవలు అందిస్తూ, అందరి సహకారంతో బ్యాంకుని ప్రగతిపథంలో నడిపిస్తున్నట్లు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు ప్రకటించారు. 2024 జూలై 20న బ్యాంకుకు జరిగిన ఎన్నికల్లో మెంబర్ల అందరి ఆశీర్వాదంతో నేను, నా సహచరులు విజయం సాధించి, 23వ తేదీన పదవీబాధ్యతలు చేపట్టి, ఈ 18 నెలల్లో అద్వితీయ అభివృద్ధి సాధించినట్లు ఆయన చెప్పారు. ఇందుకు కూటమి నాయకులందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక గోకవరం బస్టాండ్ లోని బ్యాంకు మూడవ ఫ్లోర్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకవర్గం తప్పిదాల వలన బ్యాంకు చాలా నష్టపోయిందని, ఆంక్షలలోకి వెళ్లిపోయిందని అన్నారు. అయితే పాలకవర్గసభ్యులుగా తాము పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత డిసెంబరు 31వ తేదీ నాటికి బ్యాంకులో ఈ ఏడాదిన్నరలో కష్టపడి బ్యాంకుని గాడిన పెట్టామని శంకరరావు చెప్పారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి రు 403.04 కోట్లు ఉన్న రుణాలను 537.32 కోట్లకు పెంచామని శంకరరావు చెబుతూ, ఈ 18నెలల్లోనే 134.28 కోట్లు రుణాలు ఇవ్వడం బ్యాంకు చరిత్రలో ఒక రికార్డుగా అభివర్ణించారు. 33శాతం పెరుగుదల చూపించామన్నారు. బ్యాంకు డిపాజిట్లలో అప్పుల శాతం ( సి.డి రేషియో) తమ పాలకవర్గం వచ్చేనాటికి సి.డి.రేషియో 59.41శాతం ఉండేదని, 17.74శాతం పెంచి 77.15శాతానికి చేర్చామని బ్యాంకుకు లాభాలు ఎక్కువగా సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. తాము పదవీ బాధ్యతలు చేపట్టిన నాటికి డిపాజిట్లు రు 678.41 కోట్లు ఉండగా, గత డిసెంబరు 31నాటికి రు 696.57 కోట్లకు పెంచామని శంకరరావు చెప్పారు. మ్యూచువల్ ఫండ్స్ , బంగారం వెండి కొనుగోళ్లపై శ్రద్ధ చూపిస్తున్నప్పటికీ రు 18.16 కోట్లు డిపాజిట్లను పెంచగలిగామని ఆయన తెలిపారు. రు.100 కోట్ల పైబడి ఎన్ పిఎ లోన్స్ ను రికవరీ చేసి ఎన్ పిఎ తగ్గించి, మునుపెన్నడూ లేని విధంగా ప్రతినెల గ్రాస్ ఎన్ పిఎ ను 6శాతం లోపు ఉంచుతున్నామని, ఫలితంగా 22. 45శాతం ఉన్న గ్రాస్ ఎన్ పిఎను 4. 85 శాతానికి అలాగే 12. 84శాతం ఉన్న నెట్ ఎన్ పిఎను సున్నా శాతానికి తగ్గించామని శంకరరావు తెలిపారు. ఫలితంగా 2020 నవంబరు నుండి బ్యాంకు పై ఉన్న సాఫ్ ఆంక్షలను 2025 మే 5 న ఎత్తేశారని ఆయన చెప్పారు. సాఫ్ ఆంక్షల కారణంగా సుమారు 95000 మంది సభ్యులకు నాలుగేళ్లు డివిడెండ్ రాలేదని, ఆంక్షలు తొలగించడంతో గత సంవత్సరం 2024 2025 లాభాల నుండి 12శాతం అంటే సుమారు రు.1.97 కోట్లను డివిడెండ్ గా అందించామని చెప్పారు. బ్యాంకు ఖాతాదారుల సౌకర్యార్థం కోటగుమ్మం శాఖను నూతన భవనంలోకి మార్చామని తెలిపారు. కస్టమర్స్ కు అందుబాటు ధరలో పెద్ద సైజు లాకర్స్ హబ్ కూడా ఏర్పాటు చేశామన్నారు కస్టమర్ల సౌకర్యార్థం నూతన బ్రాంచి నందు ఎటిఎం సేవలు కూడా అమలులోకి తీసుకువచ్చామన్నారు. 'సర్ఫసి చట్టం' అమలుపర్చడం ద్వారా 'సహకార చట్టం" ప్రకారం సేల్ ఆఫీసరు వారి ద్వారా మరింత పటిష్టంగా ఎన్.పి.ఏ అప్పులను వసూళ్లు చేస్తున్నట్లు శంకరరావు తెలిపారు. మూడేళ్లకు కమిషన్ పద్ధతిపై ఈవిధంగా ఒప్పందం కుదుర్చులుకున్నట్లు తెలిపారు. 2011-2012 సం.రం.ల కు ముందు ఇన్కమ్ టాక్స్ డిపార్టుమెంటు వారి నుండి బ్యాంకు కు రావలసిన రిఫండ్ గతంలో తమ పదవీకాలంలో సుమారు రు.7 కోట్లు రాబట్టామని ఆయన గుర్తుచేసారు. మళ్ళీ తమ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటికి రు.80 లక్షలు రాబట్టామని ఆయన తెలిపారు. మొత్తం మీద గతంలో ఇపుడు కల్పి, మొత్తం 7కోట్ల 80లక్షలు రిఫండ్ రాబట్టినట్లి శంకరరావు చెప్పారు. బంగారు ఆభరణాల పై గ్రాముకు అత్యధికంగా రు.8,000/- వరకు ఋణము మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు. క్లౌడ్ బేస్డ్ డిజాస్టర్ రికవరీ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం వలన ఖాతాదారుల డేటా మరింత సురక్షితంగా ఉంటుందని, సైబర్ నేరాల కు అవకాశం లేకుండా ఉంటుందని శంకరరావు చెప్పారు. అలాగే మొబైల్ బ్యాంకింగ్ కి అనుమతి వచ్చినందున త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం బ్యాంకు ద్వారా వచ్చిన తనకు గౌరవ వేతనం రు.4,68,000 లను 55 మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు రాజమహేంద్రవరం శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందించినట్లు శంకరరావు గుర్తుచేసారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించిన విధంగానే ఆర్యాపురం బ్యాంకుని కూడా అసలు వ్యాపారం చేయకుండా ఎలాంటి అభివృద్ధి లేకుండా తిరోగమనంలో నెట్టిందని డైరెక్టర్ యెనుముల రంగారావు (రంగబాబు) చెప్పారు. 2014-19కాలంలో వైసిపి హయాంలో జరిగిన తిరోగమనాన్ని, 2014వరకు శంకరరావు సారధ్యంలో పాలకవర్గం చేసిన అభివృద్ధిని , అలాగే ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని గణాంకాలతో సహా ఆయన వివరించారు.ఆయితే 51ఎంక్వైరీ వంటివాటిపై కోర్టులో ఉన్నందున వాటిపై వ్యాఖ్యానించబోమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఏ బ్యాంకు చైర్మన్ చేయని రీతిలో ప్రతిభ గల పేద విద్యార్థులకు గౌరవ వేతనం మొత్తం ఇచ్చేసిన ఘనత శంకరరావుకు దక్కుతుందన్నారు. బ్యాంకు డైరెక్టర్లు బుద్దిగ రవి,యర్రమోతు ధర్మరాజు,పిల్లి శ్యాం, పడాల శ్రీనివాస్, తురకల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు

# దాతలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక 9వ డివిజన్ బర్మా కాలనీలోని ఆర్?సిఎస్ మిల్స్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సిఎసఆర్ నిధులు రూ. 12,00,000 లక్షలతో సమకూర్చిన కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, కుర్చీలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ కళా వేదికను ఆయన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి బయలుదేరి జేఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కల ఉన్న ఎన్టీఆర్ పార్కునకు చేరుకుని అక్కడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నగర పాలక సంస్థ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జేఎన్ రోడ్డులో గుంతలు పూడుస్తున్న పనులను ఆయన టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకేసీ కళాశాల జంక్షన్లో ట్రాఫిక్నకు ఇబ్బందిగా ఉన్న కప్పు సాసర్ ను ఏం చేయాలన్న దానిపై పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బర్మా కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ అవసరాల కోసం రెప్కో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్. నిధుల కింద రూ. 12 లక్షల రూపాయలతో అద్భుతమైన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ స్కూల్లో ఒక వేదిక నిర్మించి దానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరు నామకరణం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే స్కూల్ కు పెయింటింగ్, కంప్యూటర్లు, ప్రింటర్లు, నాలుగు టీవీలు, డిజిటల్ క్లాస్ రూమ్?లు, టేబుల్స్, కుర్చీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇవన్నీ అందించి పిల్లల అభ్యాసానికి ఉపయోగపడేలా చేశామన్నారు. ఇక నగరంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రెండు-మూడు నెలల నుంచి చేపట్టిందన్నారు. ఏవి అప్పారావు రోడ్డు పూర్తిగా మారిపోయిందని, అనేక ప్రాంతాల్లో గుంటలు పూర్తి చేసే పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు జెఎన్ రోడ్డులోనూ గుంటలు పూర్తి చేసే కార్యక్రమం తీవ్రంగా జరుగుతోంది, ఏకేసీ కళాశాల వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు వారి విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, అలాగే అదే ప్రాంతంలో ట్రాఫిక్నకు ఆటంగా ఉన్న కప్పు సాసర్?ను ఏం చేయాలన్న ఆలోచనలు చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకించలేదని, కానీ సుందరీకరణ పేరుతో గత పాలకులు చేసిన పిచ్చి పనులను తాము ప్రజలకు సౌకర్యవంతంగా సరి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్ఠిస్తే రాబోయే తరాలకు ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన నగరంలో మహనీయుల విగ్రహాలు పెట్టడం మన అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తుందని, నగరంలో జరుగుతున్న పనులన్నీ తమ ఆలోచనలు కాదని... ప్రజల ఆలోచనలు, అవసరాలు తగ్గట్టుగానే చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, నాయకులు కోసూరి చండీప్రియ, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కొల్లి బుజ్జి, ముసిని బాబూరావు, ఉప్పులూరి జానకీ రామయ్య, విశ్వనాథ రాజు, దాస్యం ప్రసాద్, కందికొండ అనంత్, నగర పాలక సంస్థ అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# ఆనంద్ నగర్ హైస్కూలుకు చాంబర్ ట్రస్టు వితరణ

**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గౌతమ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆనంద్ నగర్ మున్సిపల్ హైస్కూలు వారి అభ్యర్థన మేరకు విద్యార్థుల విద్యా సౌలభ్యం నిమిత్తం రూ.53 వేల విలువ చేసే 8 సి.సి.కెమెరాలు, ఓకమెగా ఫోను,20 కుర్చీలను ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), మండవిల్లి వెంకటరాజు (రాజా), సభ్యుడు శిఖాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా స్కూలు స్టాఫ్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, పి.సుధాకర్ లకు అందచేసినట్లు ట్రస్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.



# విద్యార్థులకు పుస్తకాలు, కాస్మోస్టిక్స్ కిట్స్ పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం ఉదయం సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరి గట్టు, మార్కండేయ స్వామి గుడి దగ్గర ఉన్న "ఏ.వై.ఎస్.కే ఓరియంటల్ ఎలిమెంటరీ అండ్ హైస్కూల్,సదనం గర్ల్స్ హాస్టల్లోని 220 పేద విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, కాస్మోస్టిక్స్ కిట్స్ విద్యార్థులకు, హాస్టల్ అవసరాలకు ఫినాయిల్, వాషింగ్ పౌడర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తమ్మా రవి మాట్లాడుతూ,తల్లిదండ్రుల ఆశీర్వచనం, ఉపాధ్యాయుల గైడెన్స్ ఉపయోగించుకుని స్టూడెంట్స్ అందరూ తాము ఎంచుకున్న కెరీర్ని సాధించడానికి కష్టపడి చదవాలన్నారు.చదుకునే విద్యార్థులకు అభ్యున్నతికి సత్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన సత్య చారిటబుల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, విద్యాలహరి స్కూల్స్ అధినేత తీగల దుర్గారావు మాట్లాడుతూ సదనం స్కూల్ స్టూడెంట్స్కి సత్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. స్కూల్ హెచ్.ఎం. మహాలక్ష్మి మాట్లాడుతూ, సత్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ స్టూడెంట్స్ కి ఈ సహాయం చేసినందులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ఉపాధ్యాయుల శ్రీరామమూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కోమటి వెంకట్రావు, తుళ్ళి పద్మావతి దేవి, కాళ్ల కనకదుర్గ, సభ్యులు భీమ శంకరం, రాఘవేంద్రరావు, వెంకట్రావు, భాస్కర్, చందు, నాగేశ్వరావు, రత్నావతి, శ్రీనివాసరావు, కృష్ణవేణి, స్కూల్ ఉపాధ్యాయులు, స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

# మెదడు, వెన్నుముక వ్యాధులపై అవగాహన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం రాజమండ్రి మోడల్ కాలనీ ఎఫ్ కేఫ్ రెస్టారెంట్ వేడుక ఫంక్షన్ హాల్లో కార్యవర్గ సమావేశం,వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన పీఎంపీ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవన్ దాన్ యాప్ లో తమ వివరాలను డోన్లోడ్ చేయించుకోవాలని,అలాగే మీమీ మండలాల లోనూ అవయవం దానం గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సదస్సులో సిటీ న్యూరో కేర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ఎస్ జే బాల పరమేశ్వరరావు హాజరై మాట్లాడుతూ నరాలకు సంబంధించిన రుగ్మతల గురించి, వెన్నుపాము కు సంబంధించిన ఇబ్బందుల గురించి మెదడులో ఏదైనా ఇబ్బంది వచ్చి రక్తస్రావం జరిగినప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని,బ్రెయిన్ స్ట్రోక్ కారణాలు తెలుసుకుని త్వరితగతిన బ్రెయిన్ స్ట్రోక్ ను గుర్తిస్తే పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు.డాక్టర్ దీపక్ నూకల మాట్లాడుతూ దీర్ఘకాలిక నొప్పులకు మోకాళ్ళ నొప్పులకు అత్యాధునిక పరికరాలతో చేసే వైద్య సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.దేవానందం,జిల్లా కోశాధికారి పి చిన్ని,ఉపాధ్యక్షులు రహమాన్ ఖాన్,గౌరవ అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, సహాయ కార్యదర్శి ఏ ధనుంజయ్, రాజమండ్రి కార్యదర్శి మట్టా రమేష్ లతో పాటు అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శి కోశాధికార్లు పాల్గొన్నారు.

చెరుకూరి కుటుంబానికి

# బత్తుల పరామర్శ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన చెరుకూరి కృష్ణ ఇటీవల స్వర్గస్తులైనారు. గురువారం స్వర్గీయ కృష్ణ కుటుంబసభ్యులను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం స్వర్గీయ చెరుకూరి కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కంటే నాగ కేశవరావు, అడ్డాల శ్రీను, ఎడ్డీఏ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా గోదావరి జోన్ 2 ఇంచార్జ్‌గా

# సుమన్ బాబు నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఎస్సీ మోర్చా గోదావరి జోన్ 2 ఇంచార్జ్గా దున్న సుమన్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్ నియమాక ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా సుమన్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, ఇతర బీజేపీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో దళితులను భాగస్వాములుగా చేసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషిచేస్తానని తెలిపారు.

ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో

# ఆచార్య ఎండ్లూరి సుధాకర్‌కు ఘన నివాళి



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నేడు కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఏ.వెంకట రమణ అధ్యక్షతన ఆధునిక దళిత కవి ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎండ్లూరి సుధాకర్ చిత్ర పటానికి పూలమాల చేసి స్మృత్యంజలి ఘటించారు. అనంతరం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వెంకట రమణ మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో చెరగని సంతకం ఆచార్య ఎండ్లూరి సుధాకర్ అని పేర్కొన్నారు. ఆయన సామాజిక విముక్తే ధ్యేయంగా కలం ఝుళిపించిన సాహితీ మూర్తి అన్నారు. తెలుగు అధ్యాపకుడు పి.భాస్కర్ మాట్లాడుతూ దళిత సాహిత్యాన్ని పదునెక్కించిన అతి కొద్దిమంది కవులలో విలక్షణ కవి ఆచార్య ఎండ్లూరి సుధాకర్ అన్నారు. వర్తమాన దళిత కవిగా పేరొందిన ఆచార్య ఎండ్లూరి సుధాకర్ "నాది హిందూ నాగరికత కాదు, నాది చిందూ నాగరికత"అని ఆత్మ గౌరవంతో ప్రకటించిన ఎండ్లూరి ఉద్యమ కవిగా, కథకునిగా, పరిశోధనికునిగా, అనువాదానికునిగా బహుముఖ ప్రజ్ఞశాలిఅని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్కే. అలీముద్దీన్, వి.ఎస్. శేఖర్ బాబు, కె.పెద్దబ్బులు, కె.వెంకట్రావు, వై.శివకుమారి, సి.శాంతిసుధ, పి.ఏసురత్నం, వై.రాజేష్, పి.సూర్య, జె.గంగాధర్, పి.రామాంజనేయరావు, కె.ఉమాశంకర్, డి.భాస్కరరావు, ఎన్.కళ్యాణిదేవి, జీ.అక్షయజ్యోతి, కె.రాజ్య లక్ష్మి, టి.సుహాసిని, ఏ.జ్యోతి, ఎస్.సుధారాణి ఆఫీసు సిబ్బంది టి.రమేష్, మేఘన, తులసి, పుణ్యవతి, లక్ష్మి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలి

ఏపీ ఆదివాసి జేఏసీ డిమాండ్



**సీతంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలి ఆదివాసి జెఏసి నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్వతిపురం మన్యం జిల్లా,సీతంపేటలో రాష్ట్ర ఆదివాసి ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ నిరుద్యోగులు ఉపాధి లేక ఉద్యోగం లేక,ప్రైవేటు రంగంలో ఎస్టీలకు రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో ఉద్యోగ భద్రత లేకపోవడంతో కొన్నాళ్లకే మళ్లీ జబ్బులతో ఇంటి బాట పడుతున్నార న్నారు.మరో వైపు షెడ్యూల్డ్ ప్రాంతంలో 35 శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను మైదాన ప్రాంత ఆదివాసీ యేత్రులతో భర్తీ చేసి,అమాయక షెడ్యూల్డ్ ట్రైబల్స్ పట్టా భద్రులకు మెగా జాబ్ మేళాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు పంపిస్తున్నారు.అక్కడికెల్లిన ఆదివాసీ పట్టభద్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.కావున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు జీఓ నెంబర్ 3 పునరుద్ధరించి స్థానిక ఆదివాసీ పట్టా భద్రులతోనే 100% ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ మేరకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి.ఏ.సి) ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించటంతో ఆదివాసీ పట్టాభద్రులకు 100% న్యాయం జరుగుతుందన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, సవర చిరంజీవులు, మండంగి విజయ్ కుమార్, నిమ్మక నగేష్, అరిక గంగారాం, బిడ్డిక సూర్యం, లక్ష్మణ్, సింహాచలం, గుమ్మడి లోవ ప్రసాద్, కె.రాజా రెడ్డి, అందాల లింగా రెడ్డి, యాట్ల సరస్వతి, దమయంతి, సునిత, ఈశ్వర్, బొంజు బాబు, వెంకట్, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నుంచి గవర్నర్ గెహ్లాట్ వాకౌట్!

## గందరగోళంలో శాసనసభ శీతాకాల సమావేశాలు..!



గవర్నర్ అసెంబ్లీకి హాజరు కాకపోతే తదుపరి చట్టపరమైన చర్యల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి సిద్ధరామయ్య ప్రభుత్వం సిద్ధమైంది. అయితే, అధికార కాంగ్రెస్ నాయకుల అంచనాలకు భిన్నంగా, గవర్నర్ అసెంబ్లీకి వచ్చి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగంలోని మొదటి, చివరి పేరాల్లోని కొన్ని పంక్తులను మాత్రమే చదివి, ఆ తర్వాత వెళ్లిపోయారు. కర్ణాటక రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. జనవరి 22న జరగనున్న రాష్ట్ర శాసనసభ ఉమ్మడి సమావేశంలో ప్రసంగించడానికి గవర్నర్ థావర్?చంద్ గెహ్లాట్ నిరాకరించారు. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగంలోని సుమారు 11 పేరాలపై గవర్నర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈలోగా, గవర్నర్ ప్రసంగం లేకుండా అసెంబ్లీ సమావేశం చట్టబద్ధంగా ప్రారంభం కావచ్చో లేదో పరిశీలిద్దాం. కేంద్ర ప్రభుత్వం **MNREGA** పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదానికి దారితీసింది. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ అసెంబ్లీ సమావేశానికి హాజరవుతారా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. అయితే, గవర్నర్ అక్కడికి చేరుకుని ప్రభుత్వ ప్రసంగం పూర్తి కాపీని చదవకుండానే వెళ్లిపోయారు. పాలక పార్టీ ఎమ్మెల్యేలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తరువాత దీనిని ప్రజాస్వామ్యానికి చీకటి దినంగా పేర్కొంటూ ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో శాసనసభ గందరగోళంలో పడింది. అంతకుముందు సిద్ధరామయ్య ప్రభుత్వం తయారుచేసిన ప్రసంగం నుండి 11 అంశాలను తొలగించాలని గవర్నర్ సూచించారు. అయితే, ప్రభుత్వం దీనిని తిరస్కరించింది. అందువల్ల, ప్రసంగం చేయడానికి గవర్నర్ హాజరు కావడం సందేహాస్పదంగా మారింది. గవర్నర్ అసెంబ్లీకి హాజరు కాకపోతే తదుపరి చట్టపరమైన చర్యల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి సిద్ధరామయ్య ప్రభుత్వం సిద్ధమైంది. అయితే, అధికార కాంగ్రెస్ నాయకుల అంచనాలకు భిన్నంగా, గవర్నర్ అసెంబ్లీకి వచ్చి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగంలోని మొదటి, చివరి పేరాల్లోని కొన్ని పంక్తులను మాత్రమే చదివి, ఆ తర్వాత వెళ్లిపోయారు. గవర్నర్ వెళ్లిపోతుండగా, ఎమ్మెల్సీ బికె హరిప్రసాద్ ఆయనను ఆపడానికి ప్రయత్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. స్పీకర్ యుటి ఖాదర్, స్పీకర్ హొరట్టి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గవర్నర్‌కు వీడ్కోలు పలికారు. గవర్నర్ కారు ఎక్కగానే, ఎమ్మెల్సీ ఇవాన్ డిసౌజా, మరికొందరు రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదిలావుంటే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 176 గవర్నర్ ప్రసంగం అవసరమైన పరిస్థితులను నిర్దేశిస్తుంది. గవర్నర్ శాసనసభ లేదా శాసనసభ ఉభయ సభలను ఉద్దేశించి రెండు ప్రత్యేక సందర్భాలలో ప్రసంగించాల్సి ఉంటుంది: సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటి సమావేశం, ప్రతి క్యాలెండర్ సంవత్సరంలో మొదటి సమావేశం. ఈ సందర్భాలలో గవర్నర్ ప్రసంగం కేవలం ప్రతీకాత్మకం కాదు, రాజ్యాంగపరమైన అవసరం. ఈ ప్రసంగం ఉద్దేశ్యం శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గల కారణాలను తెలియజేయడం, ఎన్నికైన ప్రభుత్వ విధాన ప్రాధాన్యతలను పేర్కొనడం జరుగుతుంది. అయితే ఈ ప్రసంగం లేకుండా, సమావేశాన్ని చట్టబద్ధంగా ప్రారంభించడాన్ని గుర్తించే రాజ్యాంగ లాంఛనం అసంపూర్ణంగా ఉంటుంది. సమావేశం సంవత్సరంలో మొదటి సమావేశం లేదా ఎన్నికల తర్వాత మొదటి సమావేశం అయితే, గవర్నర్ ప్రసంగం లేకుండా అసెంబ్లీ చట్టబద్ధంగా శాసనసభ కార్యకలాపాలను ప్రారంభించదు. అటువంటి సమావేశంలో తీసుకున్న ఏదైనా చర్యను కోర్టులో సవాలు చేయవచ్చు. రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించవచ్చు. అయితే, సంవత్సరంలో మొదటి సమావేశం కాని వర్షాకాలం లేదా శీతాకాల సమావేశాలు వంటి సంవత్సరంలోని ఇతర సమావేశాలకు, గవర్నర్ ప్రసంగం అవసరం లేదు. రాజ్యాంగబద్ధంగా తప్పనిసరి అయిన సమయంలో గవర్నర్ ప్రసంగం లేకుండా శాసనసభ కార్యకలాపాలు ప్రారంభమైతే, అది తీవ్రమైన చట్టపరమైన బలహీనతను సృష్టిస్తుంది. అటువంటి సమావేశంలో ఆమోదించిన బిల్లులు, చర్చలు, ఆమోదించిన తీర్మానాలను న్యాయవ్యవస్థ ముందు ప్రశ్నించవచ్చు. కోర్టు మొత్తం సమావేశాన్నే చెల్లదని, దాని ఫలితాలను చెల్లదని ప్రకటించవచ్చు. నిజానికి, 1966 కలకత్తా హైకోర్టు తీర్పు ప్రకారం, గవర్నర్ ప్రసంగంలో కొంత భాగాన్ని చదివినా లేదా అధికారికంగా సభ ముందుకు తెచ్చినా, అది రాజ్యాంగ ఉల్లంఘనగా కాకుండా విధానపరమైన అక్రమంగా పరిగణిస్తారు. అలాంటి చర్య స్వయంచాలకంగా సమావేశాన్ని చెల్లుబాటు కాదు. అయితే, ముఖ్యమైన సమయంలో సభను ఉద్దేశించి ప్రసంగించడానికి పూర్తిగా నిరాకరించడం చాలా తీవ్రమైనది. రాజ్యాంగబద్ధంగా ప్రశ్నార్థకం. ఇదిలావుంటే, గవర్నర్ మొదటి, చివరి పేరాలు మాత్రమే చదివారు కాబట్టి, ఆయన ప్రసంగాన్ని చదివారని భావిస్తున్నారు. సమావేశాన్ని నిర్వహించడంలో ఎటువంటి సమస్య ఉండదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

### ప్రతిరోజూ స్కూల్‌కి

# బంక్ కొడుతున్న పిల్లాడు..

## తల్లి చేసిన పనికి దెబ్బకు దిగి వచ్చాడు..!



చిన్న పిల్లలు సహజంగానే అల్లరి చేస్తారు. వారు ఆటల్లో పడి ఉండటం వల్ల తరచుగా పాఠశాలకు డుమ్మా కొడుతుంటారు. అయితే, వారి తల్లిదండ్రులు వారిని వెళ్ళమని ఒప్పించడం, బెదిరించడం చేస్తారు. ఈ రకమైన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది, ఇది చాలా ఫన్నీ ఉంది. దాన్ని చూసిన నెటిజన్లు నవ్వు ఆపుకోలేరు.

చిన్న పిల్లలు సహజంగానే అల్లరి చేస్తారు. వారు ఆటల్లో పడి ఉండటం వల్ల తరచుగా పాఠశాలకు డుమ్మా కొడుతుంటారు. అయితే, వారి తల్లిదండ్రులు వారిని వెళ్ళమని ఒప్పించడం, బెదిరించడం చేస్తారు. ఈ రకమైన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది, ఇది చాలా ఫన్నీ ఉంది. దాన్ని చూసిన నెటిజన్లు నవ్వు ఆపుకోలేరు. నిజానికి, ఒక తల్లి తన బిడ్డను పాఠశాలకు పంపడానికి ఒక ప్రత్యేకమైన, హాస్యభరితమైన పద్ధతిని అనుసరించింది. పాఠశాల ఎగ్గొట్టే పిల్లవాడి అలవాటును మానేయమని ఆమె పోలీసులను కూడా పిలిచింది. ఆ తర్వాత ఆ పిల్లవాడు వెంటనే తన తెలివిలోకి వచ్చాడు. ఈ వీడియోలో ఒక పిల్లవాడు తన తల్లి దగ్గరు చేతులు కట్టుకుని నిల్చున్నాడు. ఈ పిల్లాడు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లకుండా ఉండటానికి సాకులు చెప్పేవాడు. పాఠశాలను బంక్ కొట్టేవాడు. దీంతో తల్లి అతనికి అర్థం చేసుకోవడానికి ఒక కొత్త పద్ధతిని అనుసరించింది. సరదాగా, పాఠశాలను బంక్ చేయడం గురించి ఆమె పోలీసుకు ఫిర్యాదు చేసింది. తరువాత ఏమి జరిగిందంటే, పోలీసు అతనికి హాస్యాస్పదంగా వివరించడానికి ప్రయత్నించారు. కానీ కొంచెం కఠినంగా.. దీని తరువాత, పిల్లవాడు వెంటనే చేతులు ముడుచుకుని, ఇక నుండి ప్రతిరోజూ పాఠశాలకు వెళ్తానని, ఇంట్లో మొబైల్ కూడా చూడనని చెప్పాడు. ఇప్పుడు ఆ పిల్లవాడి శైలి ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ ఫన్నీ వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో **just.indian.things** అనే ఐడితో షేర్ చేశారు. దీనిని ఇప్పటివరకు 9 లక్షల 96 వేలకు పైగా వీక్షించారు. 94 వేలకు పైగా ప్రజలు ఈ వీడియోను లైక్ చేసి వివిధ ఫన్నీ రియాక్షన్లు ఇచ్చారు. వీడియో చూస్తున్నప్పుడు, ఒకరు "ప్రతి తల్లికి తమ బిడ్డను నియంత్రించడానికి ఇలాంటి వ్యక్తిత్వం అవసరం. నేను వాచ్‌మ్యాన్‌ను ఉపయోగించాను" అని వ్యాఖ్యానించగా, మరొకరు "మన భారతీయులు మన పిల్లలకు విద్యను ఎంతగా విలువైనదిగా భావిస్తున్నారో ఇది చూపిస్తుంది" అని అన్నారు. మరొక వినియోగదారుడు "పోలీసు అధికారి కావడం ద్వారా పిల్లలను భయపెట్టాలనే కల ఒక కలగానే మిగిలిపోయింది" అని సరదాగా వ్యాఖ్యానించగా, మరొకరు "పిల్లలను ఇలా భయపెట్టడం సరైనది కాదు" అని అన్నారు.

# జార్ఖండ్‌లో తప్పిన ఘోర రైలు ప్రమాదం..

## ట్రక్కును ఢీకొట్టిన గోండా-అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్



జార్ఖండ్‌లోని దేవగఢ్‌లో తృటిలో ఘోర రైలు ప్రమాదం తప్పింది. రైల్వే క్రాసింగ్ దగ్గర వెళ్తున్న ట్రక్‌ను గోండా-అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దీంతో లారీ పక్కకు ఒరిగిపోయింది. ప్రమాదం చూసిన స్థానికులు భయంతో వణికిపోయారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంతో రైలు ఇంజన్ పూర్తిగా ధ్వంసమయ్యింది. జార్ఖండ్‌లోని దేవగఢ్‌లో తృటిలో ఘోర రైలు ప్రమాదం తప్పింది. రైల్వే క్రాసింగ్ దగ్గర వెళ్తున్న ట్రక్‌ను గోండా-అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దీంతో లారీ పక్కకు ఒరిగిపోయింది. ప్రమాదం చూసిన స్థానికులు భయంతో వణికిపోయారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంతో రైలు ఇంజన్ పూర్తిగా ధ్వంసమయ్యింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఈ ఘటనలో లోక్ పైలట్ తప్పిదం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. సిగ్నల్ లేనప్పటికి రైల్వే క్రాసింగ్ దగ్గరకు ఎక్స్‌ప్రెస్ రైలు దూసుకొచ్చింది. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తుకు ఆదేశించారు. జార్ఖండ్‌లోని జాసిదిహ్-మధుపూర్ రైల్వే లైన్‌లో గురువారం (జనవరి 22) ఉదయం ఈ ప్రమాదం జరిగింది. రోహిణి-నవాడిహ్ రైల్వే గేట్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది గోండా నుండి అసన్సోల్‌కు డౌన్ లైన్‌లో వెళ్తున్న రైలు నంబర్ 13510 గోండా-అసన్సోల్ ఎక్స్‌ప్రెస్ బియ్యంతో నిండిన ట్రక్కును ఢీకొట్టింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఢీకొన్న ప్రమాదం చాలా తీవ్రంగా ఉండటంతో రైల్వే ట్రాక్?ల చుట్టూ కొంతసేపు గందరగోళం నెలకొంది. ప్రమాదం జరిగిన వెంటనే, భద్రతా కారణాల దృష్ట్యా డౌన్ లైన్ - అప్ లైన్ రెండింటిలోనూ రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అనేక రైళ్లను ఎక్కడికక్కడ నిలిపివేశారు. ప్రమాదానికి సంబంధించి సమాచారం అందిన వెంటనే రైల్వే అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. రైలు రాకపోకలు గంటకు పైగా నిలిచిపోయాయి. ఆ తర్వాత, పరిస్థితి క్రమంగా సాధారణ స్థితికి రావడం ప్రారంభమైంది. ఆ తర్వాత, అసన్సోల్-ఝాజా ప్యాసింజర్ రైలును సురక్షితంగా ప్రయాణించడానికి అనుమతించారు. ఈ రైలు ప్రమాదానికి గల కారణాలను అధికారులు పరిశీలిస్తున్నారు. రైల్వే, స్థానిక అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు.

### తెలుగు రాష్ట్రాలకు

# మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్..



రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాలకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. ఏపీ, తెలంగాణ మీదగా మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రానుంది. ఈ మేరకు రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వెళ్లడం ప్రయాణికులకు మరికాస్త ప్రయోజనకరంగా ఉండనుంది. ఈ రైలు చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సర్వీసు అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి మరో కీలక రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే చర్లపల్లి-ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా, ఇప్పుడు చర్లపల్లి (హైదరాబాద్) - తిరువనంతపురం మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం కానుంది. ఇది తెలంగాణకు రెండో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కావడం విశేషం. ఈ రైలును 2026 జనవరి 23న ప్రధాని నరేంద్ర మోదీ కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు. అదే రోజున దేశవ్యాప్తంగా నాలుగు అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైళ్లను ప్రధాని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి తెలంగాణకు కేటాయించబడడం రాష్ట్రానికి ప్రాధాన్యత పెరిగినట్టుగా భావిస్తున్నారు. ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి ఒకసారి సర్వీసు అందిస్తుంది. రైలు నంబర్ 17041 ప్రతి మంగళవారం ఉదయం 7:15 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, మరుసటి రోజు బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు తిరువనంతపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 17042 ప్రతి బుధవారం సాయంత్రం 5:30 గంటలకు తిరువనంతపురం నుంచి బయలుదేరి, గురువారం రాత్రి 11:30 గంటలకు చర్లపల్లి చేరుతుంది. ఈ రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఆగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, నెల్లూరు, ఒంగోలు వంటి ప్రధాన కేంద్రాలు, తమిళనాడులో కోయంబత్తూర్, సేలం, ఎరోడ్, కాట్పాడి.. కేరళలో పాలక్కాడు, త్రిశూర్, ఎర్నాకులం, కొట్టాయం, కొల్లం, వర్కల మీదుగా తిరువనంతపురానికి చేరుకుంటుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఆధునిక సాంకేతికతతో, స్వదేశీ డిజైన్‌లో రూపొందించారు. తక్కువ ధరల్లోనే మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ రైలును ప్రవేశపెట్టారు. ఈ రైలులో నాన్-ఏసీ అయినా కంఫర్టబుల్ సీటింగ్ & స్లీపింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఫోల్డబుల్ స్నాక్ టేబుల్స్, మొబైల్, వాటర్ బాటిల్ హోల్డర్లు, రాత్రి వేళల్లో స్పష్టత కోసం రేడియం ఫ్లోర్ స్ట్రిప్స్ , ఫాస్ట్ చార్జింగ్ పాయింట్లు, ఎలక్ట్రో-న్యూమాటిక్ ఫ్లష్‌తో ఆధునిక టాయిలెట్లు, ఫైర్ డిటెక్షన్ & సేఫ్టీ సిస్టమ్, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు వంటివి ఉన్నాయి. అందుబాటు ధరల్లోనే దీర్ఘదూర ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఈ రైలు అందించనుంది. ప్రారంభ రోజైన జనవరి 23న, తిరువనంతపురం నుంచి చర్లపల్లికి వెళ్లే రైలు ప్రత్యేక రైలు నంబర్ 02029తో నడుస్తుంది. ఈ ప్రత్యేక రైలు పలు ప్రధాన స్టేషన్లలో ఆగుతూ శనివారం సాయంత్రం చర్లపల్లి చేరుకుంటుంది. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కొత్త రైలు ప్రారంభంతో తెలంగాణ నుంచి కేరళకు వెళ్లే ప్రయాణికులకు మరింత సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

## బిజినెస్ వాయిస్

# బంగారం ధరలపై షాకింగ్ న్యూస్..

### ఈ ఐదు కారణాల వల్లే పెరుగుతున్న ధరలు.. రానున్న రోజుల్లో ఇంకెంతంటే..?



బంగారం, వెండి ధరల్లో ఇటీవల రాత్రికి రాత్రి భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒక్కసారి ధరలు పెరుగుతున్నాయి. అలాగే అదే రీతిలో మరుసటి రోజు తగ్గుముఖం పడుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాల కారణంగా గోల్డ్ రేట్లు మారుతున్నాయి. బంగారం, వెండి ధరలు పెరగడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. బంగారం రేట్లు చరిత్రను తిరగరాస్తున్నాయి. రికార్డులు బద్దలు కొడుతూ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. గత ఏడాది బంగారం ధరలు ఆల్ టైం రికార్డ్?కు చేరుకోగా.. 2026లో ఆ రికార్డును అధిగమించి జీవితకాలపు గరిష్ట స్థాయిని నమోదు చేయనున్నాయి. ఈ వారంలో బంగారం రేట్లు రూ.1.55 లక్షలను క్రాస్ చేయగా.. త్వరలో రూ.1.60 లక్షల మార్క్‌ను క్రాస్ చేసేందుకు చేరువలో ఉన్నాయి. బుధవారం ఏకంగా రూ.7 వేల వరకు ఒక్కసారిగా పెరగ్గా.. గురువారం రూ.2300 వరకు కుప్పకూలాయి. దీంతో బంగారం ధరల్లో వస్తున్న ఊహించని మార్పులతో ఏ రోజు తగ్గుతుందో.. ఏ రోజు పెరుగుతుందో ఇన్వెస్టర్లు, కొనుగోలుదారులకు అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు.

**గోల్డ్ రేట్లు పెరగడానికి 5 కారణాలు..**

2025 మే 5న బంగారం రేట్లు రూ.93,540గా ఉంది. వెండి ధర 10 గ్రాముల రూ.1170గా ఉంది. ఏడాదిలోనే బంగారం, వెండి ధరలు ఎవరూ ఊహించనంతగా మారిపోయాయి

బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ ఉద్రిక్తతలే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధాలు చోటుచేసుకోవడంతో పెట్టుబడిదారులు బంగారం, వెండిలో పెట్టుబడులు ఎక్కువగా పెడుతున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్స్ ఎక్కువకావడం వల్ల వీటి ధరలు పెరుగుతున్నాయి.

ఇక చైనా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కేంద్ర బ్యాంకులు వతమ విదేశీ నిల్వలను పెంచుకోవడానికి బంగారం, వెండిని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. ధరల పెరుగుదలకు ఇదొక కారణంగా చెప్పవచ్చు

అలాగే ప్రధాన కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయనే సంకేతాలతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వైపు చూస్తున్నారు. ధరల పెరగడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది.

దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. దీంతో బంగారం, వెండి ఆధారిత ఈటీఎఫ్‌లు, డిజిటల్ ఆస్తులలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు ఆసక్తి చూపిస్తున్నారు. దేశంలో ధరల పెరుగుదలకు ఇది కూడా కారణం

ఇక భౌతికంగా బంగారంను కొనుగోలు చేసేవారు తగ్గిపోయారు. కానీ ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం గురించి ఆందోళనల క్రమంలో పసిడిపై పెట్టుబడులు పెరగడంతో ధరలు పెరుగుతున్నాయి.

**ఏడాదిలో 2 లక్షలకు చేరుకుంటుందా..?**

2026లో బంగారం ధరలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానన్న రోజుల్లో మరింతగా పెరిగి తులం 2 లక్షలకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టేవారు భారీగా లాభపడనున్నారు. ఇక వెండి ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. దీంతో వెండిలో పెట్టుబడి పెట్టేవారికి కూడా లాభం జరగనుందని బిజినెస్ అనలిస్టులు చెబుతున్నారు.

# ఉద్యోగంతో పన్లేదు..!

### ఇంటి నుంచే ఈ వ్యాపారంతో నెలకు రూ. 40 వేలు మీ సొంతం.. అదేంటంటే..



ఉద్యోగం పోయిందా.. డోంట్ వర్రీ.. మీకోసం ఓ బెస్ట్ బిజినెస్ ఐడియా మీ ముందుకు తీసుకొచ్చాం. అది ఏంటో విన్నారంటే.. కచ్చితంగా మీరు ఇప్పుడే డబ్బులు పెట్టి.. నెల నెలా లక్షలు సంపాదిస్తారు. మరి ఏంటంటే.? ఈ స్టోరీ ఓ సారి చూసేయండి. ఉద్యోగం కోసం ప్రయత్నించి.. నిరాశ చెందినవారికి ఓ అద్భుతమైన బిజినెస్ ఐడియా.. వారికి టీ వ్యాపారం ఓ లాభదాయక ఆదాయాన్ని అందిస్తుంది. కేవలం పది రూపాయల రోజూ టీని అమ్మితే.. ప్రతీ నెలా రూ. 40 వేలు, ఏడాదికి రూ. 4.8 లక్షల వరకు సంపాదించవచ్చు. ఆ వివరలు ఇలా.. ఉద్యోగం దొరకనప్పుడు, స్వయం ఉపాధిని ప్రారంభించడం ఒక తెలివైన నిర్ణయం. అలాంటి వాటిలో టీ వ్యాపారం ఒక అద్భుతమైన మార్గం అని చెప్పొచ్చు. చిన్న పెట్టుబడితో, సరైన ప్లాన్?తో టీ దుకాణం ద్వారా గణనీయమైన ఆదాయాన్ని పొందవచ్చు. ఒక కప్పు టీ ధర రూ.10గా నిర్ణయిస్తే.. రోజుకు 200 కప్పుల టీ అమ్మినట్లయితే.. రూ. 2 వేలు సంపాదించవచ్చు.. ఇలా నెల రోజులకు రూ. 60 వేలు లాభం వస్తుంది. ఇక టీ తయారీకి అయ్యే నెలవారీ ఖర్చు రూ. 15 వేలు తీసేయగా.. దుకాణం అద్దె కోసం మరో రూ. 5 వేలు పక్కన పెట్టగా.. మొత్తం నెలవారీ ఖర్చులు రూ. 20 వేలు అవుతాయి. అలా వచ్చిన లాభంలో రూ. 20 వేలు తీసేయగా.. నెలవారీ నికర ఆదాయం రూ. 40 వేలు అవుతుంది. ఈ లెక్కన, ఒక సంవత్సరంలో మొత్తం ఆదాయం రూ. 4.80 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంది. ఈ సులభమైన టీ వ్యాపారాన్ని ప్రారంభించి, లక్షల్లో సంపాదించవచ్చు.

# మధ్యతరగతి, నెల జీతం పొందేవారికి గుడ్‌న్యూస్!

### ఈ బడ్జెట్‌లో కలిగే ప్రయోజనాలు ఇవే?




రాబోయే 2026-27 బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా అంచనాలున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి, జీతాలు పొందే పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను సరళీకరణ, ఉపశమనం కోసం ఎదురుచూస్తున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నుండి యూనిఫాం ఐటీఆర్ ఫారమ్, టీడీఎస్ నిబంధనల సులభతరం, కొత్త ఆదాయపు పన్ను చట్టంపై స్పష్టమైన సర్క్యులర్ వంటి నిర్ణయాలను ఆశిస్తున్నారు. దేశవ్యాప్తంగా చాలా మంది ఇప్పుడు రాబోయే బడ్జెట్ గురించే చర్చించుకుంటున్నారు. మరో పది రోజుల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2026-27కు సంబంధించిన సాధారణ బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. మరి ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి, జీతాలు పొందేవారికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయనే అంశంపైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. ప్రతి ఏడాది బడ్జెట్ కంటే ముందు పన్ను చెల్లింపుదారులు, మధ్యతరగతి వారి చూపు నిర్మలా సీతారామన్ వైపు మళ్లింది. ఈ సారి పన్ను ప్రక్రియను సరళీకృతం చేయడమే కాకుండా సామాన్యుల జేబులకు మేలు చేసే కొన్ని పెద్ద నిర్ణయాలు తీసుకుంటారనే ఆశతో ఉన్నారు. సాధారణంగా పన్ను చెల్లింపుదారులు 7 రకాల ఐటీఆర్ ఫారమ్?లను నింపాల్సి ఉంటుంది. వివిధ ఆదాయాల ప్రకారం సరైన ఫారమ్?ను ఎంచుకోవడం చాలా క్లిష్టమైన పని, అందుకే ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 'యూనిఫామ్ ఐటీఆర్ ఫారమ్' తీసుకురావాలని ట్యాక్స్ పేయర్లు డిమాండ్ చేస్తున్నారు. మధ్యతరగతి వ్యాపారులకు అతిపెద్ద ఆందోళన దేశపు పెరుగుతున్న అప్పు. భారతదేశ యువతకు నిలయం, పురోగతి మార్గంలో ఉందని వ్యాపారులు అంటున్నారు, కానీ పెరుగుతున్న అప్పులు, భారీ పన్నులు అభివృద్ధి వేగాన్ని అడ్డుకోగలవు. ఈ బడ్జెట్ పన్ను రేట్లలో కొంత ఉపశమనం కలిగిస్తుందని, ఇది వ్యాపారం చేయడం సులభతరం చేస్తుందని, ఆర్థిక వ్యవస్థపై రుణ భారాన్ని తగ్గిస్తుందని వ్యాపారులు ఆశిస్తున్నారు.

**టీడీఎస్ నిబంధనలు..**

టిడిఎస్ ప్రక్రియ ప్రస్తుతం చాలా సంక్లిష్టమైనదిగా ఉంది. పన్ను చెల్లింపుదారులు ఎణూ ప్రత్యేక రేట్లను రద్దు చేయాలని, 2-3 రేట్లను మాత్రమే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎణూ సర్టిఫికేట్ అందించాల్సిన అవసరం ఇప్పుడు తొలగించబడాలి ఎందుకంటే ఈ సమాచారం ఇప్పటికే 26ఎస్, ఎఐఎస్ స్టేట్‌మెంట్‌లో అందుబాటులో ఉంది. ఇది కాగితపు పనిని తగ్గిస్తుంది, వివాదాలను తగ్గిస్తుంది.

**కొత్త చట్టం**

కొత్త ఆదాయపు పన్ను చట్టం ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానుంది. కాబట్టి పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం 'మాస్టర్ సర్క్యులర్' జారీ చేయాలని కోరుకుంటున్నారు. ఇది గత దశాబ్దాల పాత నియమాలను తొలగించి, కొత్త చట్టం ప్రకారం అవసరమైన సమాచారాన్ని మాత్రమే చేర్చాలి. ఇది పాత, కొత్త విభాగాల మధ్య గందరగోళాన్ని తొలగిస్తుంది. మొత్తం మీద ప్రజలు పన్నులు భారంగా ఉండకూడదని, పర్యావరణం వంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం పన్నులను ఆయుధంగా ఉపయోగించాలని కోరుకుంటున్నారు. ఆర్థిక మంత్రి ఈ డిమాండ్లను పరిగణలోకి తీసుకుంటే మధ్యతరగతికి ఉపశమనం లభిస్తుంది.

# కారు కొంటున్నారా? తెలియక ఈ పొరపాటు చేస్తే జేబుకు చిల్లే!




సొంత కారు కొనుగోలు చేయడం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పెద్ద కల. అయితే షోరూమ్‌కి వెళ్ళినప్పుడు ఎదురయ్యే అతి పెద్ద ప్రశ్న ఆటోమేటిక్ కారు తీసుకోవాలా లేక మాన్యువల్ కారు తీసుకోవాలా? ఒకప్పుడు ఆటోమేటిక్ కార్లు అంటే కేవలం లగ్జరీ విభాగంలోనే ఉండవు అనుకునేవారు. కానీ, మారుతున్న టెక్నాలజీతో ఇప్పుడు బడ్జెట్ కార్లలోనూ ఆటోమేటిక్ గేర్ బాక్స్ అందుబాటులోకి వచ్చింది. డ్రైవింగ్ సౌలభ్యం నుండి మైలేజీ వరకు ఈ రెండింటి మధ్య ఉన్న కీలక వ్యత్యాసాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. డ్రైవింగ్ అనుభవం అనేది వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. కొందరికి గేర్లు మారుస్తూ కారును పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకోవడం ఇష్టమైతే, మరికొందరు ఎడమ కాలు చేతికి పని లేకుండా హాయిగా ప్రయాణించాలని కోరుకుంటారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పెరిగిపోతున్న ట్రాఫిక్ జామ్‌ల దృష్ట్యా ఆటోమేటిక్ కార్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మరోవైపు, తక్కువ ఖర్చు ఎక్కువ నియంత్రణ కోరుకునే వారికి మాన్యువల్ కార్లే మొదటి ఛాయిస్. మరి ఈ రెండింటిలో ఏది మీ అవసరాలకు సరిపోతుందో ఇప్పుడు చూద్దాం.

**ఆటోమేటిక్ కార్ల ప్రత్యేకత - నగరాల్లో సౌకర్యం:**


ఆటోమేటిక్ కార్ల ప్రధాన ప్లస్ పాయింట్ 'కంఫర్ట్'. నగరాల్లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఉన్నప్పుడు క్లచ్ నొక్కడం, గేర్లు మార్చడం డ్రైవర్లను బాగా అలసట పరుస్తుంది. ఆటోమేటిక్ కార్లలో ఈ ఇబ్బంది ఉండదు. అంతేకాకుండా, గతంలో ఆటోమేటిక్ కార్లు తక్కువ మైలేజీ ఇస్తాయని పేరు ఉండేది, కానీ నేటి ఆధునిక ూమీ మరియు జుు టెక్నాలజీలు మాన్యువల్ కార్లతో సమానమైన మైలేజీని అందిస్తున్నాయి. కేవలం సౌకర్యవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చే వారికి ఆటోమేటిక్ కార్లు సరైన ఎంపిక.

**మాన్యువల్ కార్ల పవర్ - తక్కువ ఖర్చు నియంత్రణ:**

మాన్యువల్ కార్లు ఇప్పటికీ డ్రైవింగ్ ప్రియుల ఫేవరెట్. హైవేలపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు లేదా ఓవర్‌టేక్ చేసే సమయంలో గేర్లను మనకు నచ్చిన విధంగా నియంత్రించే సదుపాయం మాన్యువల్ కార్లలో ఉంటుంది. దీనివల్ల డ్రైవింగ్‌లో ఒక రకమైన 'థ్రిల్' లభిస్తుంది. ఆర్థిక పరంగా చూస్తే, ఆటోమేటిక్ కార్లతో పోలిస్తే మాన్యువల్ కార్ల ధర తక్కువ. అలాగే వీటిని మెయింటైన్ చేయడం లేదా రిపేర్ చేయడం కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. వాహనంపై పూర్తి కంట్రోల్ ఉండాలని కోరుకునే వారికి ఇది సరైన ఛాయిస్. మొత్తంమీద, మీరు ఎక్కువగా సిటీ ట్రాఫిక్‌లో తిరుగుతుంటే డ్రైవింగ్ సులభంగా ఉండాలనుకుంటే ఆటోమేటిక్ కారు మంచిది. అలా కాకుండా, మీ ప్రయాణాలు ఎక్కువగా హైవేలపై ఉండి, బడ్జెట్ తక్కువలో కావాలనుకుంటే మాన్యువల్ కారును ఎంచుకోవచ్చు. మీ అవసరాలు, డ్రైవింగ్ స్టైల్ బడ్జెట్‌ను బట్టి ఈ రెండింటిలో దేనికైనా ఓటు వేయవచ్చు.

# ఫోన్‌పేలో రూ.5 లక్షల వరకు లోన్..

### సింపుల్‌గా ఇలా చేస్తే నిమిషాల్లోనే డబ్బు అకౌంట్లో జమ..




జేబులో చిల్లి గవ్వ లేదు.. అత్యవసరంగా డబ్బు కావాలి.. బ్యాంకుకు వెళ్తే డాక్యుమెంట్లు, షూరిటీలు అంటూ తిప్పుతున్నారు.. ఇలాంటి టెన్షన్?లో ఉన్నారా..? అయితే మీకు శుభవార్త. మనం రోజూ వాడే ఫోన్‌పే ఇప్పుడు మీకు అండగా నిలుస్తోంది. ఎలాంటి తాకట్టు లేకుండా కేవలం మీ మొబైల్ నుంచే రూ.5 లక్షల వరకు లోన్ పొందే అద్భుతమైన అవకాశం ఉంది. ఎలా అంటే..? ప్రస్తుతం మనకు ఏ అవసరం వచ్చినా టక్కున గుర్తొచ్చేది లోన్. గతంలో మాదిరి లోన్ కావాలంటే బ్యాంకులకు వెళ్లాల్సిన పనిలేదు. చేతిలో ఫోన్ ఉంటే చాలు. నిమిషాల్లో డబ్బు అకౌంట్?లోకి వస్తుంది. డిజిటల్ చెల్లింపుల్లో సంచలనం సృష్టించిన ఫోన్‌పే ఇప్పుడు సామాన్యులకు లోన్స్ ఇవ్వడంలోనూ ముందుంటుంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వివిధ బ్యాంకులు, చీదీఖీజలతో జతకట్టి తక్షణ లోన్స్ అందిస్తోంది. మీ క్రెడిట్ ప్రొఫైల్?ను బట్టి రూ. 10,000 నుండి గరిష్టంగా రూ. 5 లక్షల వరకు పొందవచ్చు. ఇవి అన్?సెక్యూర్డ్ రుణాలు, కాబట్టి ఎలాంటి ఆస్తి లేదా బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పనిలేదు.

**72 గంటల్లోనే..**

మీ దరఖాస్తు ఆమోదం పొందిన 72 గంటల్లోపు డబ్బు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. మీ సౌలభ్యాన్ని బట్టి 12 నెలల నుండి 60 నెలల వరకు గడువును ఎంచుకోవచ్చు. ఏటా 11.30శాతం నుండి 35శాతం వరకు ఉంటాయి. 21 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు దీనికి అప్లై చేసుకోవచ్చు. నెలవారీ ఆదాయం కనీసం రూ.15,000 ఉండాలి. సిబిల్ స్కోర్ 650 కంటే ఎక్కువగా ఉంటే లోన్ వచ్చే అవకాశం ఉంటుంది.

**కావాల్సిన డాక్యుమెంట్స్**

ఈ ప్రక్రియ అంతా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్, శాలరీ స్లిప్స్ సిద్ధంగా ఉంటే సరిపోతుంది.

**దరఖాస్తు విధానం:**

ఫోన్‌పే యాప్ ఓపెన్ చేసి ూశ్ఖఅం విభాగంలోకి వెళ్లండి. మీ వ్యక్తిగత వివరాలు అందించి అర్హతను చెక్ చేసుకోండి. లోన్ మొత్తం, కాలపరిమితిని ఎంచుకుని అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయండి. ఫోన్‌పేలో ప్రాసెసింగ్ ఫీజు, ఇఎంఐ వివరాలు అన్నీ ముందే స్పష్టంగా కనిపిస్తాయి. కాబట్టి ఎలాంటి హిడెన్ ఛార్జీలు ఉండవు. సకాలంలో ఈఎంఐలు చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరిన్ని పెద్ద లోన్స్ సులభంగా పొందే అవకాశం ఉంటుంది. అత్యవసర వైద్య ఖర్చులు లేదా చిన్న వ్యాపార అవసరాలకు ఇది ఒక సురక్షితమైన మార్గం.

# చిమ్ములు చిమ్ముతున్న మిర్చి ధర.. ఇంకా పెరుగుతుందా..?



2026 జనవరి 22న గుంటూరు మిర్చి మార్కెట్‌కు 61,000 బస్తాల కొత్త మిర్చి (ఏసీ, నాన్-ఏసీ) భారీగా చేరింది. తేజా, షార్కు తేజా, రోమి 265 వంటి తేజా రకాల ధరల్లో కొంత ఒడిదుడుకులు కనిపించగా.. డీడీ 341, నాటు, సీడ్, బ్యాడిగి రకాలు స్థిరంగా, డిమాండ్‌తో కొనసాగాయి. నాణ్యతను బట్టి ధరలు మారాయి. 2026 జనవరి 22, గురువారం నాడు గుంటూరు మిర్చి మార్కెట్ మిర్చి ధరలు, మార్కెట్ పరిస్థితి ఎలా ఉందో ఈ కథనంలో తెలుసుకుందాం. గురువారం మార్కెట్‌కు మొత్తం 61,000 బస్తాల కొత్త మిర్చి చేరింది. ఇందులో నాన్-ఏసీ 40,000 నుంచి 45,000 బస్తాలు, ఏసీ 15,000 నుంచి 16,000 బస్తాలు వచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చిన సరుకులో, ముఖ్యంగా ఏసీ శాంపిల్స్‌లో తేజా రకాలు అధికంగా కనిపించాయి, ఇది ఆ రకాల ధరలపై ప్రభావం చూపింది.

రకాల వారీగా మిర్చి ధరల వివరాలు:

తేజా రకాలు: తేజా, షార్కు తేజా, రోమి 26 వంటి తేజా సెగ్మెంట్ రకాల ధరలలో గురువారం కాస్త స్లో అయినట్లు కనిపించింది. భారీగా సరుకు రావడం వల్ల ఈ రకాలపై ఒత్తిడి పడింది. కొత్త తేజా రకాలు గరిష్టంగా రూ. 19,000 పలికాయి. ఏసీ తేజా రకాలు రూ. 18,500 నుంచి రూ. 19,000 లోపు అమ్ముడయ్యాయి. షార్కు తేజా, రోమి రకాలు రూ.17,000 లోపే పలికాయి.

కర్నూల్ డీడీ, నాటు, సీడ్ రకాలు: తేజా రకాల మినహా, ఇతర రకాల మార్కెట్ స్థిరంగా, డిమాండ్‌తో కొనసాగింది. కర్నూల్ డీడీ 341 రకం గరిష్టంగా రూ. 25,000 పలికింది, కనిష్టంగా రూ16,000 క్వింటా అమ్ముడయ్యాయి. మధ్యస్థ రకాలకు రూ.16,000 నుండి రూ.20,000 వరకు ధరలు నమోదయ్యాయి. సీడ్ రకాలకు డిమాండ్ తగ్గకుండా, మార్కెట్ బాగానే ఉంది. నెంబర్ ఫైవ్ కొత్త మిర్చి రకాలు రూ.16,000 నుంచి రూ. 23,000 వరకు, నాణ్యతను బట్టి రూ.23,500 నుండి రూ.24,000 వరకు పలికాయి.

బ్యాడిగి రకాలు: 355 బ్యాడిగి కొత్త రకాలు రూ.16,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. సింజెంటా బ్యాడిగి కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.

ఇతర ప్రధాన రకాలు: 2043 ఈ రకం మార్కెట్ బాగానే ఉంది. నాణ్యత ఉన్న మిర్చి లభ్యత తక్కువగా ఉండటంతో, మంచి నాణ్యతకు రూ.30,000 పైన, ఏసీ రకాలకు రూ.35,000 వరకు ధరలు నమోదయ్యాయి. సాధారణ క్వాలిటీ రూ.30,000 నుంచి రూ.32,000 వరకు పలికింది.

బంగారం: కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.20,000 వరకు అమ్ముడయ్యాయి. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ20,000 వరకు పలికాయి.

బుల్లెట్: ఈ రకం కూడా బంగారం రకం వలె రూ.15,000 నుంచి రూ.20,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ.20,000 వరకు అమ్ముడయ్యాయి.

273 కుబేరా: నాణ్యతను బట్టి రూ.20,000 నుంచి రూ.21,000 వరకు, ఒరిజినల్ నాణ్యత రూ.22,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.20,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.

నాటు రకాలు: రూ.21,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. 334 రకం కూడా నాణ్యతను బట్టి రూ.22,000 వరకు పలికింది.

ఆర్మూర్: ఈ రకం రూ.17,000 నుండి రూ.17,500 వరకు అమ్ముడై, అమ్మకాలు బాగానే ఉన్నాయి. కొత్తవి రూ.17,500 వరకు పలికాయి, బుధవారం రూ.18,000 కూడా జరిగింది. ఏసీ రకాలు రూ.16,500 నుంచి రూ.17,500 వరకు పలికాయి.

క్లాసిక్: ఈ రకం రూ.17,000 పరిధిలో మార్కెట్ నడుస్తోంది.

108 వన్: కొత్తవి రూ.15,000 నుంచి రూ.16,000 నుంచి ప్రారంభమై, నాణ్యతను బట్టి రూ.23,000 వరకు, గరిష్టంగా రూ.23,500 వరకు పలికాయి.

నాందేడ్ సీడ్ రకాలు: రూ.15,000 నుంచి రూ.16,000 పరిధిలో ఉన్నాయి.

ఎల్లో మిర్చి:నాణ్యమైన డీలక్స్ రకాలు రూ.48,000 నుంచి రూ.49,000 వరకు అద్భుతంగా అమ్ముడయ్యాయి.

తాలు రకాలు: కొత్త తాలు, డీడీ తాలు, 341 తాలు, నెంబర్ ఫైవ్ తాలు వంటి రంగు తాలు రూ.15,000 వరకు పలికాయి. మెత్త తాలు రూ.10,000 నుంచి రూ.11,000 వరకు, మంచి రంగు తాలు రూ.13,000 నుండి రూ.15,000 వరకు పలికాయి. తేజా తాలు రంగు తాలు రూ.12,500 పరిధిలో అమ్ముడయ్యాయి. 334 తాలు రూ.10,000 పైన మంచి ధరలు పలికాయి. మొత్తం మీద, గుంటూరు మార్కెట్?కు భారీగా సరుకు రావడంతో, ముఖ్యంగా తేజా రకాలపై కొంత ఒత్తిడి పెరిగి ధరలు మందగించాయి. అయితే, నాణ్యతను బట్టి ఇతర సీడ్, బ్యాడిగి, నాటు రకాలు స్థిరంగా మంచి ధరలు పలికాయి. మార్కెట్ నాణ్యతపై ఆధారపడి నడుస్తుందని అర్థమువుతుంది.

మిర్చి ధరలు ఇంకా పెరుగుతాయా..?

అనేక మిర్చి వెరైటీలు ఇప్పటికే క్వింటాలుకు రూ.25,000 మార్కును దాటాయి. మిర్చి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోవడం. నల్లి, ఇతర తెగుళ్ల కారణంగా వేసిన పంట దిగుబడి కూడా ఆశాజనకంగా లేకపోవడమే. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తున్నప్పటికీ, ధరలు నిరంతరం పెరుగుతున్నాయి, ఇది ప్రస్తుత ధోరణి కొనసాగుతుందని సూచిస్తుంది. చాలా వెరైటీలకు తదుపరి లక్ష్యం రూ.30,000 గా ఉంది. ఇప్పటికే పసుపు మిర్చి క్వింటాలుకు రూ.44,000 చేరుకుంది, ఇది రూ.70,000 కు వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది తక్కువ మంది రైతులు మాత్రమే సాగుచేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలలోని స్టాక్ సుమారు 20 రోజులలో ఖాళీ అయిపోయే అవకాశం ఉంది. వ్యాపారస్తులు సరుకు కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. రైతులు మంచి ధర వస్తుందని ఆశించి కోల్డ్ స్టోరేజీల నుంచి సరుకును బయటకు తీయడం లేదు. గత వారం రోజులుగా, అన్ని రకాల మిర్చి ధరలు ప్రతిరోజూ పెరుగుతూనే ఉన్నాయి. కోల్డ్ స్టోరేజీల నుంచి సరుకు బయటకు రావాలంటే ధరలు మరింత పెంచడం తప్ప వేరే మార్గం లేదు. మంచి క్వాలిటీ సరుకు అంతా కోల్డ్ స్టోరేజీలలోనే ఉంది. కొత్తగా వచ్చే పంట మొదటి కోతలు కాబట్టి, అంత నాణ్యత ఉండదు. రాబోయే రోజుల్లో చైనాకు ఎగుమతులు మరింత పెరిగే అవకాశం ఉంది, వ్యాపారస్తులు సుపీరియర్, డీలక్స్ క్వాలిటీల కోసం పోటీపడుతున్నారు. దీంతో ధర పెరిగే అవకాశాలే ఎక్కువ ఉన్నాయన్నది నిపుణులు అంచనా.

### ఎండు చేపలను

# చీప్‌గా తీసి పారేయకండి..

### ఇవి తెలిస్తే ఫుల్‌గా లాగించేస్తారు..



ఎండు చేపలు అనే పేరు వినగానే వామ్మో.. మాకొద్దు బాబోయ్ ఆ వాసనను మేము తట్టుకోలేము అంటూ దీనిని చాలా మంది పక్కన పెట్టేస్తారు. అలాంటి వారు వీటి గురించి తెలుసుకుంటే వీటిని వదలకుండా అలవాటు చేసుకుని మరి తింటారు. మరి, ఇంకెందుకు లేట్ తెలుసుకుందామా..

**అధిక ప్రోటీన్ ఉన్న ఆహారం:** ఈ ఎండు చేపలలో ప్రోటీన్?లు అధికంగా ఉంటాయి. క్రీడలు ఆడే వాళ్ళు మాంసం కంటే వీటిని మీ భోజనంలో చేర్చుకుంటే మీ శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. అప్పుడు మీరు రోజంతా అలిసిపోకుండా ఉంటారు. కొవ్వు పెరగకుండానే తగినంత ప్రోటీన్‌ను కూడా పొందుతారు.

**గాయాలను తగ్గించే మంచి ఆహారం:** ఎండు చేపలు గాయాలను తగ్గిస్తాయి. ఎందుకంటే, వీటిలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మంట మీద పోరాడుతుంది. ఇంకా మీరు ఆస్తమా, సోరియాసిస్ తో బాధపడుతుంటే.. వాటిని తగ్గించడంలో ఎండు చేపలు ముఖ్య పాత్రను పోషిస్తాయి.

**బరువు తగ్గడం :** ఎండు చేపలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటిని మీ డైట్ లో చేర్చుకుంటే.. మీరు ఆరోగ్యంగా బరువు పెరగకుండా ఉంటారు. 50 గ్రాముల ఎండు చేపలలో మీకు 150 కేలరీలతో పాటు ప్రోటీన్ దొరుకుతుంది. కాబట్టి, దీనిని రాత్రి భోజనంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.


**మెదడు పనితీరును మెరుగుపరచడం :** మీకు సరిగా గుర్తు ఉండటం లేదా ? జ్ఞాపక శక్తి తక్కువగా ఉన్న వారు ఎండు చేపలు తీసుకుంటే ఆ సమస్యకు చెక్ పెట్టొచ్చు. దీనిని మీ ఆహారంలో చేర్చుకుంటే మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

**పళ్ళు, ఎముకలకు మంచిది :** విటిమిన్ డి తక్కువగా ఉండే వాళ్లు దీనిని తీసుకోవడం చాలా మంచిది. ఎందుకంటే వీటిలో దొరికే విటమిన్ డి పళ్ళు, ఎముకలను బలపరుస్తుంది. మీరు దీనిని మీ భోజనంలో చేర్చుకోవడం వలన పళ్ళు, ఎముకలు బలంగా తయారవుతాయి. ఇంకా చెప్పాలంటే ఇది సహజంగా దొరుకుతుంది.

### కనుమరుగవుతున్న ప్రపంచంలోనే

# అతి పెద్ద ముగ్గురాయి నిక్షేపాలు..

### మంగంపేట బెరైటీస్ మైన్స్ ఇక లేనట్టేనా..?



ప్రపంచంలోనే అత్యంత పెద్ద ముగ్గు రాయి నిక్షేపాలు కలిగిన మంగంపేట బెరైటీస్ మైన్స్ ఇక లేనట్టేనా... దాదాపు 5 దశాబ్దాల కాలం భారతదేశానికి బెరైటీస్ ఘనులలో వెన్ను దన్నుగా నిలిచిన ఈ గనుల ప్రాంతం మరో రెండేళ్లలో కనుమరుగైపోతుందా..? ఎన్నో వేలాది మందికి ఉపాధి కల్పించిన ఈ ప్రాంతం కాలగర్భంలో కలిసిపోనుందా..? ప్రపంచంలోనే బెరైటీస్ అంటే గుర్తొచ్చేది ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో గల మంగంపేట మైన్స్. ఉమ్మడి కడప జిల్లాలో భాగంగా ఆ తరువాత అన్నమయ్య జిల్లాకు ప్రస్తుతం తిరుపతి జిల్లాలో మంగపేట ముగ్గు రాయి నిక్షేపాలు ఉన్నాయి. అలాంటి మైన్స్ రానున్న కాలంలో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. మరో రెండేళ్లు మాత్రమే ఇక్కడ ఈ నిక్షేపాలు దొరుకుతాయంట. దాదాపు 52 సంవత్సరాలుగా ఇక్కడ బెరైటీస్ నిక్షేపాలను అందించిన ఈ ప్రాంతం రానున్న కాలంలో ఒక మైలురాయిగా మాత్రమే నిలవనుంది. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ నిక్షేపాలను వెలికి తీసేటప్పుడు వాడే మిషనరీ ప్రెషర్ వల్ల వచ్చే వేడిని తగ్గించడానికి ఈ బెరైటీస్?ను అధికంగా వాడుతారు. 1974లో ప్రారంభమైన ఈ మైన్స్ మరో రెండేళ్ళు మాత్రమే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ మరో 5000 మెట్రిక్ టన్నులు మాత్రమే బెరైటీస్ తీయగలమని తేల్చి చెప్పారు. ఏడాదికి మూడువేల మెట్రిక్ టన్నులు ప్రస్తుతం తీస్తున్నామని మంగంపేట బెరైటీస్ గనుల సీపీవో గోపీనాథ్ తెలిపారు. అయితే ఇక్కజ దొరికే పుల్లరిన్ నిక్షేపాల పరిశోధన, దాని శుద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. మంగంపేట మైన్స్?లో బెరైటీస్ నిక్షేపాల తవ్వకాలు ఆగిపోయినా.. మరో పది నుంచి పదిహేనేళ్ళ వరకు సరిపోయేలా నిల్వలు ఉన్నాయని సీపీవో తెలిపారు..

# డీమార్ట్ కాదు.. ఈ స్టోర్లలో ఆఫర్లు తెలిస్తే..

### వెంటనే బ్యాగ్ పట్టుకొని పరిగెడతారు.. ఏవో తెలుసా?




మధ్య తరగతి వారికి తక్కువ ధరకే సరుకులను అందించే విసయంలో డి-మార్ట్ అనేది ఎప్పుడూ టాప్‌లోనే ఉంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే.. ఎందుకంటే ఇక్కడ చాలా ఉత్పత్తులు బయట దుకాణాల కంటే చాలా తక్కువ ధరలకు లభిస్తాయి. డీ మార్ట్‌తో పాటు తక్కువ ధరకే నిత్యావసర సరుకులు అందించే కొన్ని స్టోర్లు కూడా ఉన్నాయని చాలా మందికి తెలియదు. అవును డీమార్ట్ తరహాలోనే ప్రత్యేక ఆఫర్లతో కొన్ని స్టోర్లు జనాలకు తక్కవ ధరకే సరుకులను అందజేస్తున్నాయి. అవేంటో తెలుసుకుందాం పదండి. మార్కెట్‌లో డిమార్డ్ సమానంగా జనాలకు సరుకు అందించే స్టోర్స్ జాబితాలో జియో మార్ట్ ఒకటి. అవును ఈ స్టోర్ కూడా డిమార్ట్ మాదిరిగానే కొన్ని ప్రత్యేక వస్తువులపై ఆఫర్లు ప్రకటిస్తుంది. ఇది బల్క్ ఆఫర్‌లను, పెద్ద మొత్తంలో ఉత్పత్తులను కొనుగోలు చేసినందుకు ఫ్రీ లేదా తక్కువ డెలివరీ ఛార్జీలను వేస్తుంది. మీరు జియో మార్ట్ యాప్ లేదా వెబ్‌సైట్ నుంచి సరుకులు ఆర్డర్ చేస్తే.. ఆఫర్‌లను బట్టి కొన్ని సార్లు ధరలు మారవచ్చు.కాబట్టి కొనేప్పుడు ఇతర స్టోర్లతో ధరలను కంప్యార్ చేసుకోండి.

బిగ్ బాస్కెట్: ఇది కూడా మీకు తక్కవ ధరకే సరుకులను అందిస్తుంది. అయితే ఇది కేవలం అన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ స్టోర్స్‌లో కూడా మంచి డిస్కౌంట్లను లభిస్తాయి. ముఖ్యంగా ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులు, బ్రాండెడ్ వస్తువులు కొంచెం ఖరీదైనవిగా ఉన్నప్పటికీ.. నాణ్యతకు విలువ ఇచ్చే వారికి ఇది మంచి ఎంపిక. ఇక్కడ ఎంపిక చేసిన సరుకులపై 11-12% వరకు డిస్కౌంట్లు అభిస్తుంది.

బ్లింకిట్: ఇది కూడా ఒక ఆన్‌లైన్ స్టోర్ ఇక్కడ కూడా మీకు చాలా ఆఫర్‌లు ఉంటాయి. సరుకులను ఫాస్ట్ గా డెలివరీ చేయడంలో ఈ స్టోర్లలో ప్రస్తుతం టాప్‌లో ఉంది.ఈ స్టోర్ నుంచి ఏదైనా వస్తువు ఆర్డర్ చేసుకుంటే కేవలం 10-20 నిమిషాల్లోనే అవి మీ ఇంటి చేరుకుంటాయి. రోజువారీ కిరాణా సామాగ్రి నుంచి వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల వరకు ప్రతీది ఈ స్టోర్‌లో దొరుకుతుంది. ఇక్కడ కూడా ఇంచుమించు డీమార్ట్ తరహా ధరలకే సరుకులు లభిస్తాయి.

విశాల్ మెగా మార్ట్: ఇక్కడ కూడా మీకు సరుకులపై ఆఫర్లు లభిస్తాయి. కిరాణా సామాగ్రి, బట్టలు, గృహోపకరణాలను సరసమైన ధరలకు పొందడానికి మరొక గొప్ప ప్రదేశం ఇది. ఇక్కడ కొన్ని ఉత్పత్తులు డి-మార్ట్ కంటే చౌకగా కూడా లభించవచ్చు

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్: మీరు ఆన్‌లైన్ ద్వారా షాపింగ్ చేయాలనుకుంటే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కూడా మంచి ఆఫర్లను అందిస్తాయి. ఇక్కడ కూడా కిరాణా నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు అన్నింటిపై 10--12 శాతం వరకు ధర తగ్గింపులు లభిస్తాయి. ఈ రెండు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ పండుగ సీజన్?ల్లో భారీ డిస్కౌంట్లను అందిస్తాయి. కాబట్టి డి-మార్ట్ మాత్రమే కాకుండా, అనేక ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దుకాణాలు కూడా తక్కువ ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్నాయి. ఆఫర్లు, ధరలను చూసుకొని షాపింగ్ చేయడం ద్వారా మీరు డబ్బు ఆదా చేసుకోవచ్చు.

## క్రీడా వాయిస్

# ఓ వైపు వరల్డ్ కప్ వివాదం..

### మరోవైపు ఫిక్సింగ్ కలకలం..
### క్రికెట్‌లో దేశం పరువు నిలువునా తీస్తున్నారుగా..




బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరోసారి తీవ్ర వివాదాల్లో చిక్కుకుంది. భారత క్రికెట్‌పై విమర్శలు చేయడంలో ముందుండే బంగ్లాదేశ్, ఇప్పుడు తన సొంత గడ్డపై జరుగుతున్న లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో జరిగిన ఒక కీలక మ్యాచ్ ఫలితం ముందే నిర్ణయించబడిందని స్వయంగా ఆ టీమ్ అధికారి ఒకరు బయటపెట్టడం ఇప్పుడు సంచలనంగా మారింది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో జనవరి 21న జరిగిన రెండో క్వాలిఫైయర్ మ్యాచ్ ఒక పెద్ద కుంభకోణానికి వేదికైంది. సిల్హెట్ టైటాన్స్, రాజ్‌షాహి వారియర్స్ మధ్య జరిగిన ఈ పోరులో సిల్హెట్ జట్టు 12 పరుగుల తేడాతో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే ఈ ఓటమి సహజంగా జరిగింది కాదని, తమ జట్టులోని ఒక కీలక ఆటగాడు ఫిక్సింగ్‌కు పాల్పడి జట్టును మోసం చేశాడని సిల్హెట్ టైటాన్స్ టీమ్ సలహాదారు ఫహీమ్ అల్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఆవేదనతోనే ఆయన తన పదవికి రాజీనామా చేస్తూ సోషల్ మీడియా వేదికగా అసలు నిజాన్ని వెల్లడించారు.ఫహీమ్ అల్ చౌదరి తన ఫేస్‌బుక్ లైవ్ సెషన్‌లో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. "ఈ రోజు మ్యాచ్ కల్తీ అయింది. మా జట్టులోని ఒక ఆటగాడు తనను తాను అమ్ముకున్నాడని నాకు సమాచారం అందింది. అతను మాతో అబద్ధాలు చెప్పి సిల్హెట్ టైటాన్స్ జట్టును, సిల్హెట్ ప్రజల భావోద్వేగాలను మోసం చేశాడు. అతనికి డబ్బు కావాలంటే నన్ను అడగాల్సింది, మేమే ఏర్పాటు చేసేవాళ్లం. కానీ ఇలా జట్టుకు ద్రోహం చేయడం నన్ను తీవ్రంగా కలచివేసింది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డును డిఫెన్స్‌లో పడేశాయి. ఆ మ్యాచ్‌లో జరిగిన విచిత్రమైన పరిణామాలు కూడా ఈ ఫిక్సింగ్ ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. రాజ్‌షాహి వారియర్స్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సిల్హెట్ టైటాన్స్ 13 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది. అంటే చివరి 42 బంతుల్లో కేవలం 60 పరుగులు మాత్రమే కావాలి. టీ20 క్రికెట్‌లో ఇది చాలా సులభమైన లక్ష్యం. కానీ ఒక్కసారిగా సీన్ మారిపోయింది. 16.3 ఓవర్ నుంచి 17.3 ఓవర్ మధ్యలో సిల్హెట్ వరుసగా మూడు వికెట్లు కోల్పోయి కుప్పకూలింది. చివరికి 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. గెలిచే మ్యాచ్?ను కావాలనే చేజార్చుకున్నట్లు కనిపించడంతో అనుమానాలు నిజమయ్యాయి. ప్రస్తుతం 2026 టీ20 వరల్డ్ కప్ వేదిక మార్పు విషయంలో ఐసీసీతో, భారత్?తో గొడవ పడుతున్న బంగ్లాదేశ్ బోర్డుకు, ఈ ఫిక్సింగ్ వివాదం పెద్ద తలనొప్పిగా మారింది. సొంత లీగ్ లోనే పారదర్శకత లేకపోతే అంతర్జాతీయ స్థాయి టోర్నీలను ఎలా నిర్వహిస్తారని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. బీసీబీ ఈ విషయంలో విచారణ జరుపుతామని చెబుతున్నప్పటికీ, ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఫిక్సింగ్ మరక బంగ్లాదేశ్ క్రికెట్ ప్రతిష్టను ప్రపంచ దేశాల ముందు దెబ్బతీసింది.

### హిట్‌మ్యాన్ ఇకపై

# 'డాక్టర్' రోహిత్ శర్మ..

### అరుదైన గౌరవానికి ఎంపికైన భారత మాజీ కెప్టెన్



టీమిండియా సక్సెస్ ఫుల్ కెప్టెన్, సిక్సర్ల కింగ్ రోహిత్ శర్మ అరుదైన గౌరవానికి సెలక్ట్ అయ్యారు. మైదానంలో బౌలర్లను ఉతికి ఆరేస్తూ హిట్‌మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న రోహిత్, ఇప్పుడు తన పేరు ముందు డాక్టర్ అనే బిరుదును తగిలించుకోబోతున్నారు. క్రికెట్ ప్రపంచంలో భారత్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించి నందుకు గాను ఆయనకు ఈ అత్యున్నత గౌరవం దక్కనుంది. భారత క్రికెట్ దిగ్గజం రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కనుంది. ముంబైలోని ప్రముఖ డీవై పాటిల్ యూనివర్సిటీ రోహిత్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. క్రీడారంగంలో ఆయన సాధించిన అసాధారణ విజయాలు, ప్రపంచ వేదికపై భారతదేశ ఖ్యాతిని చాటిచెప్పిన తీరును గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు యూనివర్సిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. జనవరి 24, 2026న జరిగే యూనివర్సిటీ 10వ కాన్వొకేషన్ వేడుకలో రోహిత్ శర్మ ఈ పట్టాను అందుకోనున్నారు. ఈ వేడుకలో ఆయనే ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నారు. రోహిత్ శర్మ భారత క్రికెట్ చరిత్రలో ఒక స్టార్‌గా నిలిచిపోయారు. కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ తర్వాత టీమిండియాకు ప్రపంచకప్‌ను అందించిన మూడవ కెప్టెన్ ఆయనే. రోహిత్ సారథ్యంలో భారత్ 2024 టీ20 ప్రపంచకప్‌ను గెలవడమే కాకుండా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడింది. అటు ఆసియా కప్ టైటిళ్లను కూడా తన కెప్టెన్సీలో భారత్ ఖాతాలో వేశారు. జట్టును ముందుండి నడిపించడంలో, యువ ఆటగాళ్లను ప్రోత్సహించడంలో రోహిత్ శైలి ప్రత్యేకమైనదని క్రీడా పండితులు ప్రశంసిస్తుంటారు. రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌ను గమనిస్తే.. ఆయన ఒక అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నారు. ఇప్పటివరకు ఆయన 67 టెస్టులు, 282 వన్డేలు, 159 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. టెస్టుల్లో 4301 పరుగులు, వన్డేల్లో ఏకంగా 11,577 పరుగులు, టీ20ల్లో 4231 పరుగులు సాధించారు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక బ్యాటర్ గా రోహిత్ పేరిట ప్రపంచ రికార్డు ఉంది. ప్రస్తుతం ఆయన కేవలం వన్డే ఫార్మాట్ కు మాత్రమే అందుబాటులో ఉన్నారు. టెస్టులు మరియు టీ20లకు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా క్రికెటర్లకు ఇలాంటి గౌరవ డాక్టరేట్లు లభించడం చాలా అరుదు. గతంలో సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలకు మాత్రమే ఇలాంటి గౌరవం దక్కింది. ఇప్పుడు ఆ జాబితాలో రోహిత్ శర్మ చేరడం గర్వకారణం. రోహిత్ అభిమానులు ఈ వార్త విన్నప్పటి నుండి సోషల్ మీడియాలో డాక్టర్ రోహిత్ శర్మ అంటూ ట్రెండ్ చేస్తున్నారు. కేవలం క్రికెట్ మైదానంలోనే కాదు, సామాజికంగా కూడా రోహిత్ అందిస్తున్న స్ఫూర్తిని ఈ డాక్టరేట్ గుర్తిస్తోంది.

# కోహ్లీ తాగిన ఆ డ్రింక్ ఖరీదెంతో తెలిస్తే మైండ్ బ్లాక్..




విరాట్ కోహ్లీ మరోసారి తన క్లాస్‌ను నిరూపించుకున్నారు. ఇండోర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో అద్భుత శతకంతో మెరిసిన కోహ్లీ.. సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న మరో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. అయితే కోహ్లీ సెంచరీ చేసినప్పటికీ భారత్‌కు ఓటమి తప్పలేదు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 1-2 తేడాతో కోల్పోయింది. ఆట మధ్యలో విరాట్? ఓ అతి చిన్న బాటిల్‌ను తెరిచి లిక్విడ్‌ను నోట్లో పోసుకోవడం చూసి నెటిజన్లు తెగ ఆశ్చర్యపోతున్నారు. ఇంతకు ముందెన్నడూ అంత చిన్న బాటిల్‌ను చూడలేదని కొత్త కాంబినేషన్‌తో తయారైన లిక్విడ్ అయి ఉంటుందని భావిస్తున్నారు. ఆ షాట్ దాని ఖరీదు కూడా వేలల్లోనే ఉండొచ్చని కేవలం విదేశాల్లో లభిస్తుందని చర్చించుకుంటున్నారు. సాధారణంగా ఆట మధ్యలో శరీరం డీహైడ్రేట్ కాకుండా ఎనర్జీ డ్రింక్ తాగడం ఆటగాళ్లు చేస్తుంటారు. బాటిల్ అతి చిన్నది కావడంతో ఏమై ఉంటుందన్న సందేహం ఫాన్స్‌లో పెరిగింది. టీమిండియాలో అత్యంత ఫిట్ గా ఉండే ప్లేయర్ విరాట్ కోహ్లీ. కోహ్లీ ఓ పరుగుల యంత్రమే కాదు ఫిట్?నెస్? ఫ్రీక్ కూడా. 37 ఏళ్ల వయసులోనూ యువ క్రికెటర్లకు సవాల్ విసిరే శరీర ధారుడ్యం, మెరుపు వేగం అతనిది. ఆ ఫిట్‌నెస్ నిలకడగా మెయిన్‌టెయిన్ చేయడం అంత ఈజీ కాదని తెలిసి ఎంతో కష్టపడుతుంటారు కోహ్లీ. ఆహారం విషయంలో క్రమశిక్షణతో ఉంటారు విరాట్ కోహ్లీ. రోజూ ఉదయం క్రికెట్ ప్రాక్టీస్ కంటె ముందు కార్డియో వర్కవుట్స్ చేస్తారు. నవంబర్ 5న తన పుట్టిన రోజు సందర్భంగా తన డైట్ సీక్రెట్స్ ను రివీల్ చేసారు. ఫిట్‌నెస్ విషయంలో తను ఎదుర్కొన్న ఛాలెంజ్ ఆహారమనీ ఆరు నెలలుగా రోజుకు మూడు సార్లు ఒకే రకమైన భోజనం తినగలననీ విరాట్? అన్నారు. తన ఆహారంలో దాదాపు 90% ఆవిరి మీద ఉడికించినవి ఉంటాయనీ తను రుచి కోసం ఆరాటపడే వ్యక్తిని కానని చెప్పారు. నిజానికి, కోహ్లీ బాదం పాలు తాగుతారు. బాదం పాలలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగానూ కేలరీలు తక్కువగాను ఉంటాయి.

# అయిందా..బాగయిందా..

### ఐసీసీ మీటింగ్‌లో భారీ అవమానం.. వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ అవుట్




2026 టీ20 ప్రపంచకప్ ఆతిథ్య వివాదం ముదురుతోంది. భారత్‌లో ఆడే ప్రసక్తే లేదని, టోర్నీని బహిష్కరించడానికైనా సిద్ధమేనని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. ఐసీసీ విధించిన డెడ్‌లైన్‌ను సైతం బంగ్లా బృందం బేఖాతరు చేస్తూ తమ మొండి పట్టును వీడటం లేదు. భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2026 టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనే విషయంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తన పంతాన్ని వీడడం లేదు. జనవరి 22న (గురువారం) జరిగిన కీలక సమావేశంలో బీసీబీ అధికారులు, ఆటగాళ్లు, బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ పాల్గొని ఒక కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తమ జట్టును అక్కడికి పంపేది లేదని, అవసరమైతే టోర్నీని బహిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు. ఐసీసీ తమ విజ్ఞప్తిని పట్టించుకోకుండా అన్యాయం చేస్తోందని వారు ఆరోపిస్తున్నారు.ఈ సమావేశం అనంతరం ఆసిఫ్ నజ్రుల్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఐసీసీ మాకు న్యాయం చేయలేదు. మేము ఎవరికీ తలవంచం. ఒకవేళ బంగ్లాదేశ్ వంటి ప్రధాన జట్టు ప్రపంచకప్ ఆడకపోతే దాని పరిణామాలు ఎలా ఉంటాయో అందరికీ అర్థం కావాలి. మా ఆటగాళ్ల ప్రాణాలను పణంగా పెట్టి మేము భారత్?కు పంపలేము" అని ఆయన వ్యాఖ్యానించారు. ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తప్పించడం వెనుక ఉన్న కారణాలు తమ దేశ గౌరవానికి సంబంధించినవని, ఇలాంటి పరిస్థితుల్లో తమ ఆటగాళ్లకు భారత్‌లో భద్రత ఉంటుందని నమ్మలేమని బంగ్లాదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది. వాస్తవానికి ఐసీసీ ఈ విషయంలో ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. భారత్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లకు ఎలాంటి భద్రతా ముప్పు లేదని స్వతంత్ర భద్రతా సంస్థల నివేదికలు స్పష్టం చేశాయని, షెడ్యూల్‌ను మార్చే ప్రసక్తే లేదని ఐసీసీ ఓటింగ్ ద్వారా తేల్చిచెప్పింది. బంగ్లాదేశ్ కోరినట్లు వారి మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చడం కుదరదని, ఇది భవిష్యత్తులో చెడు సంప్రదాయాలకు దారితీస్తుందని ఐసీసీ భావిస్తోంది. బుధవారం నాటి ఓటింగ్?లో 14 మంది సభ్యులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం గమనార్హం. మరోవైపు టీమిండియాతో సత్సంబంధాలు లేని పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బంగ్లాదేశ్‌కు సపోర్టుగా నిలిచింది. ఒకవేళ శ్రీలంకలో కుదరకపోతే బంగ్లా మ్యాచ్‌లకు తాము ఆతిథ్యం ఇస్తామని పీసీబీ ప్రతిపాదించింది. అయితే ఐసీసీ మాత్రం ఇప్పటికే స్కాట్లాండ్ జట్టును స్టాండ్‌బైలో ఉంచింది. గురువారం చివరి గడువు ముగిసేలోపు బంగ్లాదేశ్ రాతపూర్వక అంగీకారం తెలపకపోతే, ఆ జట్టును టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను గ్రూప్-సిలో చేర్చనున్నారు. మరి కొద్ది గంటల్లో బంగ్లాదేశ్ తన భవిష్యత్తును తానే నిర్ణయించుకోనుంది.

# కోహ్లీ, రోహిత్‌లతో విభేదాలు..

### ఘాటుగా స్పందించిన గంభీర్.. ఏమన్నాడంటే..?

గంభీర్ హయాంలో భారత్ ఆసియా కప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌లో జట్టు ప్రదర్శన పడిపోవడం పెద్ద ఆందోళనగా మారింది. 2026లో టెస్టులు తక్కువగా ఉండటం గంభీర్‌కు కొంత ఊరట కలిగించే విషయమే అయినా, ఒకవేళ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ విఫలమైతే ఆయన పదవికి ముప్పు తప్పకపోవచ్చు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిన్న అర్ధరాత్రి ఓ క్రిప్టిక్ పోస్ట్‌ను షేర్ చేశాడు. ఇందులో ఎవరి పేర్లను ప్రస్తావించకుండానే, తాను చెప్పాలనుకున్నది సూటిగా చెప్పడం గమనార్హం. గత కొన్ని నెలలుగా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను జట్టు నుంచి తప్పించడానికి గంభీర్ ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వారు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలనే నిర్ణయం వెనుక, అలాగే దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధన వెనుక గంభీర్ హస్తం ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. టెస్టులు, వన్డేల్లో భారత జట్టు పేలవ ప్రదర్శన చేస్తున్న తరుణంలో, గంభీర్ కావాలనే కోహ్లీ, రోహిత్‌లను జట్టుకు దూరం చేయాలనుకుంటున్నారనే ఆరోపణలు పెరిగాయి.గతంలో గంభీర్ మాట్లాడుతూ.. "2027 వరల్డ్ కప్‌కు ఇంకా రెండేళ్ల సమయం ఉంది, ఎవరికీ జట్టులో చోటు గ్యారెంటీ కాదు" అని వ్యాఖ్యానించారు. ఇది అందరికీ వర్తించనప్పటికీ, విమర్శకులు మాత్రం దీనిని కోహ్లీ, రోహిత్‌లకు వ్యతిరేకంగా చిత్రీకరించారు. ఈ నేపథ్యంలో, గంభీర్ మొదటిసారిగా పరోక్షంగా ఈ వివాదంపై స్పందించారు. "దుమారం చల్లారిన తర్వాత, ఒక కోచ్‌కు ఉండే 'అపరిమితమైన అధికారం' గురించి అసలు నిజం అందరికీ అర్థమవుతుంది. అప్పటి వరకు, అత్యుత్తమ ఆటగాళ్లు, నా సొంత వాళ్ళైన వారితోనే నన్ను పోల్చడం నాకు వింతగా, విడ్డూరంగా అనిపిస్తోంది," అని శశి థరూర్ చేసిన ఒక పోస్ట్‌కు సమాధానంగా గంభీర్ ఎక్స్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో ప్రధానమంత్రి తర్వాత అత్యంత కష్టమైన పని గంభీర్‌దే అంటూ కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అభివర్ణించారు. నాగ్‌పూర్‌లో భారత్-న్యూజిలాండ్ తొలి టీ20 ప్రారంభానికి ముందు గంభీర్‌ను కలిసిన థరూర్, గంభీర్ ప్రశాంతంగా తన పని తాను చేసుకుపోతున్నారని, ఆయన నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.




**గంభీర్ ఎదుర్కొంటున్న ఆరోపణలు:**

**రోహిత్ - గంభీర్ మధ్య దూరం:** రోహిత్ శర్మ, గంభీర్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, ప్రాక్టీస్ సెషన్లలో కూడా వారు ఒకరినొకరు ఎదురుపడటం లేదని వార్తలు వచ్చాయి. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన సమయంలో వీరిద్దరి మధ్య మాటలు పూర్తిగా నిలిచిపోయాయని 'దైనిక్ జాగరణ్' నివేదించింది.

**కోహ్లీతో విభేదాలు:** ఒకప్పుడు నవ్వుతూ మాట్లాడుకున్న కోహ్లీ, గంభీర్.. ఇప్పుడు కేవలం అవసరమైన మేరకు మాత్రమే మాట్లాడుకుంటున్నారని సమాచారం.

**పదవిపై స్పష్టత:** డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటనలో ఓటమి తర్వాత, తాను సొంతంగా తప్పుకోనని, ఒకవేళ బీసీసీఐ నిర్ణయం తీసుకుంటే దానికి గౌరవిస్తానని గంభీర్ స్పష్టం చేశారు.


సినీ వాయిస్ CINEMA




## గ్లామర్ డోస్ పెంచిన ప్రియా ప్రకాష్ వారియర్..

### ఫ్యాన్స్ కోసం తప్పదు బాస్ అంటున్న ముద్దుగుమ్మ

తొలి సినిమా ఒరు అదార్ లవ్లో కన్నుగీటి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మలయాళ నటి ప్రియా ప్రకాష్ వారియర్, ఆ తర్వాత సినీ అవకాశాల విషయంలో వెనుకబడ్డారు. ప్రారంభంలో టాలీవుడ్, బాలీవుడ్‌ల నుండి ఆఫర్లు వచ్చినా, ఆమె నటించిన చెక్, ఇష్క్, బ్రో వంటి తెలుగు చిత్రాలు విజయవంతం కాకపోవడంతో ఇక్కడ అవకాశాలు తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్‌లో గ్లామర్ ప్రదర్శించినా పెద్దగా ఉపయోగపడలేదు. తమిళంలో కొన్ని హిట్స్ వచ్చినా, అవి ఆమె కెరీర్‌కు పెద్దగా దోహదపడలేదు.



## బుకింగ్స్‌లో రికార్డులు బద్దలుకొట్టిన బాస్ సినిమా!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రమే 'మన శంకర వర ప్రసాద్ గారు'. దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మంచి హిట్ గా నిలిచి రీజనల్ గా రికార్డు వసూళ్లు సొంతం చేసుకుంది. అయితే ఈ సినిమాకి కేవలం మన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్ లో కూడా సాలిడ్ వసూళ్లు వస్తున్నాయి. ఇలా మొత్తం ఓవర్సీస్ లో 5 మిలియన్ డాలర్స్ కి పైగా వసూళ్లు అందుకున్న సంక్రాంతి సినిమాగా ఇది నిలిచి అదరగొట్టింది. ఇక లేటెస్ట్‌గా బుకింగ్స్‌లో కూడా ఈ సినిమా రికార్డులు బద్దలుకొడుతూ దూసుకెళ్తుంది. ఈ సినిమాతో ఈ కొన్ని రోజుల్లోనే ఏకంగా 5.2 మిలియన్ ఫాస్టెస్ట్ టికెట్ సేల్స్ ని కొల్లగొట్టి బాక్సాఫీస్ బాక్సులు బద్దలగొడుతున్నారు మన శంకర వరప్రసాద్ గారు. బుక్ మై షో, డిస్ట్రిక్ట్ యాప్స్ లో కలిపి ఈ సినిమాకి 52 లక్షల టికెట్స్ కి పైగా అమ్ముడుపోయాయట. ఇది రీజనల్ గా ఆల్ టైం రికార్డు కూడా అని మేకర్స్ ప్రకటించారు. దీనితో మెగాస్టార్ మేనియా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ సినిమాలో వెంకీ మామ కూడా సాలిడ్ రోల్ నటించగా నయనతార హీరోయిన్ గా నటించారు. అలాగే భీమ్స్ సంగీతం అందించిన ఈ సినిమాని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెలలు నిర్మాణం వహించారు.

## వరుణ్ సందేశ్ 'హలో ఇట్స్ మీ' టైటిల్, ఫస్ట్ లుక్ విడుదల

'హ్యాపీ డేస్', 'కొత్త బంగారు లోకం' తరహాలో ఓ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు హీరో వరుణ్ సందేశ్. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'హలో ఇట్స్ మీ'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తూనే షగ్నశ్రీ వేణున్ స్వయంగా దర్శకత్వం వహించడం విశేషం. ఎస్ 2 ఎస్ సినిమాస్, శ్వాస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై వి.ఎస్.కె సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్ నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్?ను హైదరాబాద్?లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ సందేశ్ మాట్లాడుతూ..

ఇటీవల వరుసగా థ్రిల్లర్ సినిమాలు చేశానని, చాలా కాలం తర్వాత మనసుకు హత్తుకునే మంచి ప్రేమకథలో నటిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. నేటి యువత, ప్రేమ, అపార్థాల నేపథ్యంలో సాగే ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుందని దర్శకురాలు షగ్నశ్రీ తెలిపారు. హీరోయిన్‌గా చేస్తూనే దర్శకత్వ బాధ్యతలు చేపట్టడం పట్ల నిర్మాతలు, అతిథులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. దర్శన్ మదమంచి మరో హీరోగా



నటిస్తున్న ఈ చిత్రానికి వంశీకాంత్ రేఖన సంగీతం, బ్రహ్మతేజ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

### ఎట్లా ఉండేవాడివి ఇలా మారిపోయావేంటన్న..!!

## ఇతను ఎవరో గుర్తుపట్టారా..?

కొంతమంది నటులు వరుస సినిమాలతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్నారు. అలాగే మరికొందరు కొన్ని సినిమాలతోనే పాపులర్ అవుతున్నారు. ఇక కొంతమంది సినిమా సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ సినిమాలు చేసి అలరిస్తున్నారు. ఇక ఈ ఫొటోలో ఉన్న వ్యక్తిని గుర్తుపట్టారా.? ఆయన చాలా ఫేమస్. సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది నటీనటులు తమ టాలెంట్ తో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. కొంతమంది కొన్ని సినిమాలకే పరిమితం అవుతున్నారు కానీ మరికొంతమంది మాత్రం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇక పై ఫొటోలో కనిపిస్తున్న నటుడిని గుర్తుపట్టారా.? టక్కున చూస్తే కనిపెట్టడం కష్టమే కానీ ఆయన చాలా ఫేమస్.. కమెడియన్ గా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. తన కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు. ఇప్పుడు ఇలా గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు. ఇంతకూ అతను ఎవరో కనిపెట్టరా.? తాగుబోతు పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాడు ఆ నటుడు.. అబ్బా తమ్ముడు.!! అనే డైలాగ్ తో చాలా పాపులర్ అయ్యాడు. పై ఫొటోలో కనిపిస్తున్న నటుడు ఎవరో సినిమాల్లో కమెడియన్ గా రాణించిన నటుడు తాగుబోతు రమేష్.. అలామొదలైంది సినిమాలో ఆయన చేసింది చిన్న పాత్రే అయినా.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయింది అది. అబ్బా తమ్ముడు.!! అనే డైలాగ్ తో పాపులర్ అయ్యాడు ఆయన. సినిమాల్లో కమెడియన్ గా రాణించిన రమేష్.. ఆతర్వాత జబర్దస్త్ లో స్కిట్స్ చేసి నవ్వించారు. అలాగే పలు టీవీ షోల్లోనూ పాల్గొన్నారు. తనదైన కామెడీతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాడు. తాజాగా ఓ



ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఇలా నయా లుక్ లో కనిపించి షాక్ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. తన బాల్య స్నేహితుడు, దర్శకుడు ప్రభావ్ దర్శకత్వంలో రాబోయే మామ మామ చిత్రంలో మాత అనే రఫ్ అండ్ టఫ్, సీరియస్ నెగటివ్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపాడు. ఈ లుక్‌ను ప్రభావ్ డిజైన్ చేశారని, కడప రౌడీ షీటర్ స్లాంగ్‌తో ఆ పాత్ర ఉంటుందని రమేష్ తెలిపాడు. ఈ పాత్ర పూర్తిస్థాయి సీరియస్ క్యారెక్టర్ అని, పుష్ప చిత్రం స్లాంగ్ తరహాలో మామ మామలో తన పాత్రకు ప్రత్యేకమైన యాస ఉంటుందని, ప్రేక్షకులు థియేటర్లలో తన కొత్త లుక్ చూసి షాక్ అవుతారని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు రమేష్.

## నా సినిమాల్లో హీరో పాత్రలకు కారణం వాళ్లే..



దర్శకుడు పూరీ జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల పాత్రలు నిజజీవితంలో కష్టాలు చూసి, పోరాట పటిమను అలవరుచుకున్నవని ఆయన అన్నారు. తన బాల్యం చీకటిమయం కాదని, తల్లిదండ్రుల ప్రేమలో పెరిగానని స్పష్టం చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి లుక్కేయండి. టాలీవుడ్ దర్శకుడు పూరీ జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల పాత్రలు నిజ జీవితం నుంచి పుట్టుకొచ్చినవి అని తెలిపారు. తన బాల్యం చీకటిమయం కావడంతో ఇలాంటి కథలు రాస్తారని, సమాజం పట్ల ఆగ్రహం, ఫ్రస్ట్రేషన్ ఉంటాయని కొందరు భావిస్తున్నట్టుగా చెప్పిన దర్శకుడు పూరి.. తనకు చీకటి బాల్యం లేదని, తల్లిదండ్రులు తనను చక్కగా పెంచారని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల సంరక్షణలో హ్యాపీగా పెరిగిన పిల్లల కంటే, ఒక పేరెంట్?ను కోల్పోయినవారు లేదా అమ్మానాన్న ఇద్దరినీ కోల్పోయినవారు జీవితంలో ఎక్కువ సఫర్ అవుతారని ఆయన పేర్కొన్నారు. అలాంటి పిల్లలు సహజంగానే మరింత బలంగా ఉంటారని, వారిలో స్ట్రెంగ్త్, సర్వైవల్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి పెయిన్ చూసి పెరిగినవారే చాలా స్ట్రాంగర్‌గా ఉంటారని తాను భావిస్తానని పూరీ జగన్నాథ్ వివరించారు. అందుకనే తన కథల్లో హీరోలు అనాథలుగా లేదా బ్రోకెన్ ఫ్యామిలీల నుంచి వచ్చినవారిగా ఉంటారని, వారిని తాను చాలా బలమైన వారిగా ఫీల్ అవుతానని చెప్పారు. ఒక రైటర్‌గా, తనకు అన్నీ ఉండి పక్కవారికి లేనిది చూసినప్పుడు ఎక్కువ బాధపడతామని, అలాగే అమ్మానాన్నలు లేని అనాథల బాధను మరింతగా అర్థం చేసుకోగలమని ఆయన అన్నారు. అలాంటి అనాథలు మానసికంగా మనకంటే ఎక్కువ బలంగా ఉంటారని ఆయన నమ్మకం. పిల్లలకు వేటాడి పెట్టడమే కానీ, వేటాడటం నేర్పించమని ఆయన ఒక ఉదాహరణగా చెప్పారు. సంపాదిస్తుంటాం, పిల్లలకు ఇస్తాం, వారు తిని పడుకుంటారు. వారికి బయట ఎలా బతకాలో తెలియదు. కానీ, అనాథలకు తెలుసు. అందుకే తన కథల్లోని పాత్రలు తినాలంటే వేటాడగలవని పూరీ జగన్నాథ్ వివరించారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL